# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

హైదరాబాద్
17-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 30

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## పార్లమెంట్‌లో మార్మోగిన తెలంగాణ

**ఏపీ విభజనను తప్పు పట్టిన బిజెపి ఎంపీ తేజస్వి**

**కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహం వ్యక్తం చేసే క్రమంలో సంచలన కామెంట్స్**

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్ :

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు హాట్ హాట్ గా సాగుతున్నాయి. డి లిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుకు సంబంధించి ఆమోదంతో పాటు చర్చ జరిపేందుకు మూడు

- మిగతా 2వ పేజీలో

# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

## ఇందులో ఎలాంటి రాజకీయం లేదు.. 30 ఏళ్లుగా మహిళలు ఎదురు చూస్తున్నారు

- వారికి అవకాశం ఇవ్వడం మన బాధ్యత
- చట్టసభల్లోనూ వారి సత్తా చాటేలా చేద్దాం
- ఈ బిల్లు ఆమోదంలో నాకు క్రెడిట్ వద్దు
- ఏకగ్రీవంగా ఆమోదించే విపక్షాలకే దక్కుతుంది
- దీనిని విస్మరించే వారిని మహిళలు క్షమించరు
- ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన తేవద్దు
- డీలిమిటేషన్‌తో దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదు
- మహిళా బిల్లుపై పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** మహిళా రిజర్వేషన్ బిల్లును రాజకీయ కోణంలో చూడవద్దు అని ప్రధాని మోదీ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఏ పార్టీకి అనుకూలం కాదు అన్నారు. దానికి రాజకీయ రంగు పూయవద్దు అన్నారు. ఎవరు బాధ్యులైనా, ఇప్పటికే మహిళా రిజర్వేషన్ బిల్లును ఆలస్యం చేశామన్నారు. ఈ బిల్లులను తీసుకువచ్చిన సక్సెస్ ట్రెజరీ బెంచ్‌లకు కానీ, మోదీకి కానీ దక్కదని, ఇది భారత ప్రజాస్వామ్యానికి దక్కుతుందని ఆయన అన్నారు.



## తెలంగాణ అంటే అంత చులకనా తేజస్వీ

**వెంటనే క్షమాపణలు చెప్పాల్సిందే**

**దీనిపై బిజెపి ఎంపిలు నోరు మెదపరా**

**జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపాటు**

## తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

**ఎపిలో 25 నుంచి 38కి పెరుగుదల**

**డీలిమిటేషన్‌పై హోంమంత్రి అమిత్ షా వెల్లడి**

**దక్షిణాదికి అన్యాయం జరగదని వివరణ**

- మిగతా 2,3వ పేజీలో

## ‘కుల గణన’ వెనుక రాజకీయ వ్యూహం!

**వెబ్ సైట్ లో పెట్టిన తెలంగాణ ప్రభుత్వం**

**కేంద్రం పై ఒత్తిడి పెంచేందుకే**

**దేశానికి రోల్ మోడల్ గా రేవంత్ సర్కార్**



2లో

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** దేశంలో తెలంగాణ ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందా? కుల గణన విషయంలో ఆదర్శంగా నిలిచిందా? కేంద్ర ప్రభుత్వాన్ని డిఫెన్స్ లో పెట్టిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం కుల గణన వివరాలను బయట పెట్టింది. అయితే ఇప్పుడే ఎందుకు అనే అంశంపై రాజకీయ వర్గాల్లో జోరుగాద్ సత్య నడుస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ కుల గణనకు సంబంధించిన



3లో

## అందరి చూపు జగిత్యాల వైపు!

**చాలా రోజుల తర్వాత జనంలోకి కేసీఆర్**

**జీవన్ రెడ్డి చేరికకు రంగం సిద్ధం ..భారీ బహిరంగ సభ**

**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గులాబీ పార్టీ**

తెలంగాణ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు కేసీఆర్ కోసం. ఆయన ప్రజల మధ్యకు ఎప్పుడు వస్తారా? ఏం చెబుతారా అని ఆసక్తిగా గమనిస్తున్నారు. ఇటువంటి తరుణంలో ఈ నెల 20న జగిత్యాల రానున్నారు కేసీఆర్. అక్కడ భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి గులాబీ పార్టీలో చేరుతున్న క్రమంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సభ కేవలం చేరికల కు మాత్రమే పరిమితం కాదు. రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పేదిగా ఉండబోతుందనేది విశ్లేషకుల మాట. తెలంగాణ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత ప్రజలకు దూరంగా ఉంటున్నారు

## డ్రగ్స్ కేసులో కేటీఆర్

**ఓవర్ డోస్‌తో మరణించిన కేదార్**

**ఆయన ద్వారా దుబాయిలో పెట్టుబడులు**

**సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం**

**పైలెట్ రోహిత్ రెడ్డి నోరు విప్పితే మరిన్ని సంచలనాలు**



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో**

తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది మోయినాబాద్ డ్రగ్స్ కేసు. కొద్ది రోజుల కిందట ఫామ్ హౌస్ లో వెలుగు చూసిన ఈ డ్రగ్స్ పార్టీ తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది.

2లో

## తమిళనాడులో కరుణానిధి, జయలలిత ప్రచారం!


**ఆర్టిఫిషియల్ టెక్నాలజీతో ప్రచార హోరు**

**గ్రామీణ, పాత తరం ఓట్లే టార్గెట్**

“ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు హోరాహోరీగా సాగుతున్నాయి. ప్రచారం పర్వం పతాక స్థాయికి చేరుకుంది. నువ్వా నేనా అన్నట్టు సాగుతోంది. అయితే ఇప్పటికీ తమిళనాడు రాజకీయాల్లో జయలలితతో పాటు కరుణానిధి ప్రభావం తగ్గలేదు.

క్రైమ్ మిర్రర్, ఎలక్షన్ డెస్క్ : అధికార డిఎంకె, విపక్ష అన్న డీఎంకే ఇప్పటికీ తమ ప్రచారంలో ఆ ఇద్దరి నేతల పేర్లు చెబుతూనే ఉన్నాయి. అయితే ఒక అడుగు ముందుకేసి డిజిటల్ టెక్నాలజీని కూడా వాడుకుంటున్నాయి. ఆర్టిఫిషియల్







## రాజకీయాలను వదిలే ప్రసక్తి లేదు!

**వచ్చే ఎన్నికల్లో నల్గొండ జిల్లాలో బరిలోకి**

**తేల్చి చెప్పిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**

**డి లిమిటేషన్ తో మారిన రాజకీయ వ్యూహం**

3లో



## కనిపించని బొత్స!

**రాజకీయాల నుంచి నిష్క్రమించారా?**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి దూరమైనట్టేనా**


**పొలిటికల్ వర్గాల్లో ఆసక్తికర చర్చ**

3లో

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

**స్పీకరస్ సహా 9మంది విరణ కోరిన హైకోర్టు**

**విచారణ మే 6కు వాయిదా**



3లో

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత వేటు వ్యవహారం మరోసారి




# మహిళా బిల్లుతో చరిత్ర సృష్టిద్దాం

లోక్‌సభలో డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు అంశంలో క్రెడిట్ ఎవరిదన్న దానిపై ఆలోచించరాదు అన్నారు. కావాలంటే మీరు క్రెడిట్ తీసుకోవచ్చు అని ఆయన ప్రతిపక్షాలకు చెప్పారు. ముందుగా 33 శాతం మంది మహిళలు ఇక్కడకు రావాలన్నారు. భారతీయ సోదరీమణులను నమ్మండి అని, వారి ఇంటెలిజెన్స్‌ను గుర్తించాలన్నారు. నారీ శక్తి వికసిత్ భారత్‌కు ఉపయోపడుతుందన్నారు. మనం తీసుకోబోయే నిర్ణయాన్ని మహిళలు వీక్షిస్తున్నారని, మన ఉద్దేశాలను కూడా గమనిస్తున్నారన్నారు. మహిళా రిజర్వేషన్ పక్రియను మరింత ఆలస్యం చేయవద్దు అన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లులతో ఏ రాష్ట్రాక్రి అన్యాయం జరగదు అని, ఎవర్నీ వివక్షపూరితంగా చూడబోమన్నారు. అలాగే దక్షిణాదికి అన్యాయం అంటున్న వాదనలో కూడా వాస్తవం లేదన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో తనకు క్రెడిట్ అవసరం లేదని మోదీ అన్నారు. ఒకవేళ బిల్లు పాసైన తర్వాత.. ఎవరైనా కావాలంటే వారి పేరు, ఫోటో మీద ఫుల్ పేజీ యాడ్ ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అందరి అచీవ్‌మెంట్‌గా చూడాలన్నారు. ఇది ఏ ఒక్క వ్యక్తి, లేదా రాజకీయ పార్టీకి చెందిన సక్సెస్ కాదన్నారు. కానీ ఒకవేళ మూడు దశాబ్దాల తర్వాత కూడా ఈ సంస్కరణ చేపట్టకపోతే, అప్పుడు ఆ లబ్ది ఏ పార్టీకి దక్కదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించేవారు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకుంటారన్నారు. డీలిమిటేషన్ అంశంలో గ్యారెంటీ ఇవ్వనున్నట్లు ప్రధాని తెలిపారు. గ్యారెంటీ, ప్రామిస్ పదాలు వాడమంటే వాడుతానని, ఒకవేళ తమిళంలో దీనికి తగిన పదం ఏదైనా ఉందంటే దాన్ని కూడా చెబుతానని, మన ఉద్దేశం స్వచ్ఛమైందైతే, అప్పుడు పదాలతో ఆడాల్సిన అవసరం ఉండదని ఆయన అన్నారు. దేశ చరిత్రలో ఇదో కీలక ఘట్టమని ఈ సందర్భంగా మోదీ వ్యాఖ్యానించారు. కాలానుగుణంగా మనం కూడా మారాలన్నారు. వాస్తవానికి ఈ బిల్లును 30 ఏళ్ల క్రితమే ఆమోదించాల్సిందని చెప్పుకొచ్చిన ఆయన.. ఇది దేశ చరిత్రలోనే గొప్ప బిల్లు అని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ఆమోదించడం ప్రస్తుత పార్లమెంట్‌కు ఓ కీలక సువర్ణావకాశమని ఈ సందర్భంగా మోదీ పేర్కొన్నారు. 'దేశానికి సరికొత్త దిశను సూచించే ప్రయత్నం చేస్తున్నాం. దేశంలోని సగం జనాభాకు అధికారం ఇవ్వడం అద్భుత ఘట్టం. వికసిత్ భారత్ అంటే మౌలిక వసతుల కల్పనే కాదు.. మహిళలకు అధికారం ఇవ్వడం కూడా. వికసిత్ భారత్‌లో మహిళల భాగస్వామ్యమే లక్ష్యం. మహిళలకు అధికారమిస్తే దేశానికి సరికొత్త మార్గం చూపిస్తారు. మహిళలకు నిర్ణయాధికారం ఇవ్వడమే మా లక్ష్యం. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలు లేవు. ఈ విషయంలో విపక్షాలను మహిళలు ఎప్పటికీ క్షమించరు' అని ప్రధాని చెప్పుకొచ్చారు. పంచాయతీల్లో రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో మాత్రం బిల్లును అడ్డుకుంటున్నారు. ఈ బిల్లుకు మద్దతిచ్చే రాజకీయ పార్టీలకే మనుగడ ఉంటుంది. 30 ఏళ్లలో ఇదే అంశం రుజువైంది. మహిళల్లో రాజకీయ చైతన్యం పెరిగింది. అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుతున్నారు. చీపురు పనికాదు.. పార్లమెంట్‌లో సీట్లు అడుగుతున్నారు. ఇప్పుడు బిల్లును వ్యతిరేకించిన వారిని మహిళలే శిక్షిస్తారు' అని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుతానికి 33 శాతం రిజర్వేషన్లు అమలుచేయనివ్వండని.. ఆ తర్వాత ఓబీసీ, ఇతర వర్గాల కోటాపై ఆలోచిద్దామని పార్లమెంట్ వేదికగా మోదీ కోరారు. 'పార్లమెంట్‌పై నాకు నమ్మకం ఉంది. అత్యంత వెనుకబడిన వర్గానికి చెందిన నాకు ప్రధాని పదవి దక్కింది. తప్పకుండా ఓబీసీలకు న్యాయం చేస్తాం. మహిళా రిజర్వేషన్‌కు రాజకీయ రంగు పులమొద్దు. ఈ బిల్లు రాజకీయ పార్టీల కోసం కాదు.. మహిళల కోసమే అంటూ.. రిజర్వేషన్లు మహిళల హక్కు. 2029లో రిజర్వేషన్లు అమలు చేయకపోతే మహిళలకు అన్యాయం జరిగినట్టవుతుంది. వికసిత్ భారత్ సాధనలో మహిళలదే కీలక పాత్ర. ఇప్పటికైనా మహిళా రిజర్వేషన్ ఆలస్యం కాకూడదు. దీనికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు. 'దేశమంతా ఒక్కటే.. ప్రాంతీయ భేదాలు ఉండకూడదు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని ప్రాంతాలూ సమానమే. ఉత్తర భారతం, దక్షిణ భారతం అనే తేడా మాకు లేదు. చిన్న రాష్ట్రాలకు ఎలాంటి అన్యాయం జరగదు. దేశాన్ని ముక్కలు చేసే అధికారం మనకు లేదు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై నాకు ఎలాంటి క్రెడిట్ అవసరం లేదు. అన్ని పార్టీలకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం ప్రకటన చేస్తా. నా స్వార్థం కోసం బిల్లు అంటూ తప్పుడు ప్రచారం చేయవద్దు' అని మోదీ తన ప్రసంగంలో వివరించారు. ఈ బిల్లులతో దేశానికి సరికొత్త దశ, దిశను ఇస్తున్నాం.

# 'కుల గణన' వెనుక రాజకీయ వ్యూహం!

డేటాను ఇటీవల వెబ్సైట్లో అందుబాటులో ఉంచింది. అయితే ఇది సామాజిక బాధ్యతగా కాదు. పక్కా రాజకీయ వ్యూహంతోనే అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా జాతీయస్థాయిలో మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజనపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న సమయంలోనే తెలంగాణ ప్రభుత్వం ఈ అస్త్రాన్ని బయటకు తీయడం విశేషం.

**జనగణన ప్రారంభం..**

ప్రస్తుతం రాజకీయ పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు తెలంగాణ సర్కార్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా జనగణన ప్రక్రియ ప్రారంభం అయింది. ఈ తరుణంలో కుల గణన కూడా చేపట్టాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. కేవలం 50 రోజుల్లోనే 1.12 కోట్ల కుటుంబాల డేటాను సేకరించగలిగింది తెలంగాణ సర్కార్. విజయవంతంగా వెబ్సైట్లో పొందుపరిచింది. తక్కువ రోజుల వ్యవధిలో రాష్ట్ర ప్రభుత్వాలే చేస్తున్నది.. కేంద్ర ప్రభుత్వం చేయలేదా? అనే ప్రశ్న ఉత్పన్నమయ్యేలా చేసింది తెలంగాణ సర్కార్. ఈ డేటా ద్వారా సామాజిక న్యాయం సాధించడంలో తాము దేశానికి రోల్ మోడల్ అని చాటుకోవాలని రేవంత్ రెడ్డి సర్కార్ బలమైన వ్యూహంతోనే పనిచేసింది.

**కులాల పట్టు చూపేందుకు..**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా డీ లిమిటేషన్ ఫీవర్ కొనసాగుతోంది. మరోవైపు ఈ ప్రక్రియతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే ఆందోళన పెరుగుతోంది. 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన సీట్ల విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ బలం తగ్గిపోతుందనే ఆందోళన ప్రధాన కారణం. ఈ నేపథ్యంలో శాస్త్రీయమైన కుల గణన వివరాలు చేతిలో ఉంటే.. సామాజిక వర్గాల వారు తమ వాటాలను డిమాండ్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఒక బలమైన ఆధారం దొరుకుతుంది. 56% ఉన్న బీసీలు, మెజారిటీగా ఉన్న మాదిగ సామాజిక వర్గాల గణాంకాలు ఇప్పుడు రాజకీయాల్లో కొత్త సమీకరణలకు దారితీస్తాయి. రేవంత్ సర్కార్ పక్క రాజకీయ వ్యూహంతోనే ఈ ఎత్తుగడ వేసినట్లు అర్థమవుతోంది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఇతర రాజకీయ పరిణామాల దృష్ట్యా ఈ నివేదిక అధికార కాంగ్రెస్ పార్టీకి రక్షణ కవచంల పనిచేసే అవకాశం ఉంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదనకు ఈ సర్వే ఫలితాలు చట్టబద్ధతను కల్పిస్తాయి. ఈ సామాజిక వర్గం ఎంత వెనుకబడి ఉందో లెక్కలతో సహా నిరూపించడం ద్వారా.. సంక్షేమ పథకాల కేటాయింపులో పూర్తిగా వారికి న్యాయం చేయవచ్చు. అయితే జాతీయ రాజకీయాలను షేక్ చేసేలా తెలంగాణ ప్రభుత్వం ఈ కులగణను తెరపైకి తేవడం మాత్రం హాట్ టాపిక్.

# డ్రగ్స్ కేసులో కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ ప్రకంపనలకు కారణం అయ్యింది. ఇప్పుడు రోజుకో మలుపు తిరుగుతోంది. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చుట్టూ ఉచ్చు బిగుస్తున్న కొద్దీ ఈ వ్యవహారం వెనుక ఉన్న చీకటి కోణాలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా దుబాయిలోని డ్రగ్స్ రాకెట్ ఎపిసోడ్ మరింత సంచలనాలకు కారణం అవుతోంది. మరిన్ని సంచలనాలకు తెరతీసే అవకాశం కనిపిస్తోంది.

**ఎవరీ కేదార్?**

దుబాయిలో డ్రగ్స్ ఓవర్ డోస్ తో కేదార్ అనే వ్యక్తి మరణించారు. అతనితో కెప్టెన్ రోహిత్ రెడ్డికి ఆర్థిక లావాదేవీలు ఉన్నాయని.. స్నేహ సంబంధాలు కొనసాగాయని పోలీసులు ప్రాథమిక విచారణలో తేలింది. అదే కేదార్ తో బిఆర్ఎస్ అగ్రనేతలకు ఉన్న సాన్నిహిత్యం పై వస్తున్న ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేగుతున్నాయి. పోలీస్ విచారణలో భాగంగా రోహిత్ రెడ్డి, అతని సోదరుడు రితేష్ రెడ్డి ఖాతాల నుంచి అదే కేదార్ కు దాదాపు 25 లక్షల రూపాయల బదిలీ జరిగినట్లు ప్రత్యేక అధికారుల బృందం తన విచారణలో గుర్తించింది. కేదార్ మరణించినప్పుడు రోహిత్ రెడ్డి అక్కడే ఉన్నారన్నది పోలీసుల అనుమానం. దానిపై కూడా ఆరా తీస్తున్నారు.

**పెట్టుబడులు మేనేజ్ చేసే వ్యక్తిగా..**

దుబాయిలో కేదార్ సర్వసాధారణ వ్యక్తి కాదు అని పోలీసుల విచారణలో తేలినట్లు ప్రచారం సాగుతోంది. దుబాయిలో ప్రముఖులకు చెందిన ఆస్తులను, పెట్టుబడులను మేనేజ్ చేసే కీలక వ్యక్తి అని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ క్రమంలోనే రోహిత్ రెడ్డిని డ్రగ్స్ కేసులో విచారిస్తుంటే... ఈ కేసు మూలాలు మెల్లగా దుబాయ్ పెట్టుబడుల వైపు మళ్లీనట్లు సమాచారం. ఇటువంటి పరిస్థితుల్లో ఈ డ్రగ్స్ కేసుల్లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సంబంధాలు ఉన్నాయంటూ కాంగ్రెస్ సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు విస్తృతం అవుతున్నాయి. కేదార్ ద్వారా దుబాయిలో బినామీ ఆస్తుల నిర్వహణ జరిగిందని.. ఆ గుర్తు బయటపడకుండా ఉండేందుకే రోహిత్ రెడ్డి మౌనం వహిస్తున్నారని తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది.

## కాంగ్రెస్ కుట్ర అంటున్న గులాబీ పార్టీ..

డ్రగ్స్ కేసుతో భారత రాష్ట్ర సమితిని నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని గులాబీ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. ఇందులో అనవసరంగా కేటీఆర్ పేరును తెరపైకి తెస్తున్నారని ఖండిస్తున్నారు. ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్య అని... కేటీఆర్ ను ఇరుకున పెట్టేందుకు చేస్తున్న కుట్రగా వారు అభివర్ణిస్తున్నారు. ప్రస్తుతం చంచల్ గూడా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు రోహిత్ రెడ్డి. రోహిత్ రెడ్డి నోరు విప్పితే మాత్రం తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనమే. అయితే ఈ కేసును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ గా తీసుకున్న క్రమంలో రాబోయే రోజుల్లో మరిన్ని సంచలనాలు వెలుగు చూసే ఛాన్స్ కనిపిస్తోంది. అదే క్రమంలో గులాబీ పార్టీలో మాత్రం సెగలు రేపుతోంది.

# పార్లమెంట్‌లో మార్మోగిన తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

రోజులపాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే డి లిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని విపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో కేంద్రం స్పందించింది. ఎవరికి అన్యాయం జరగదని హామీ ఇచ్చే ప్రయత్నాలు చేసింది. ఇలాంటి సమయంలో బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ పై అనుచిత వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీని తిట్టే క్రమంలో ఆయన తెలంగాణ ప్రస్తావన తెచ్చారు. గతంలో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను విడదీసిన తీరు దారుణంగా ఉందని కామెంట్ చేశారు. ఇప్పుడు ఇది అటు తిరిగి ఇటు తిరిగి తెలంగాణ వివాదానికి కారణం అవుతోంది.

**యూపీఏ 2 హయాంలో..**

యూపీఏ 2 అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ విభజన జరిగిన సంగతి తెలిసిందే. అప్పట్లో పార్లమెంట్లో జరిగిన వివాదం సర్వత్ర ఆందోళన వ్యక్తం అయింది. పార్లమెంటు సమావేశాల్లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆ బిల్లును అప్పటి కాంగ్రెస్ ఏపీ ఎంపీలు సైతం విపరీతంగా వ్యతిరేకించారు. పార్లమెంట్ తలుపులు మూసి ఈ బిల్లును ఆమోదించినట్లు విమర్శలు వచ్చాయి. అయితే ఇప్పుడు డి లిమిటేషన్ బిల్లు విషయంలో అదే కాంగ్రెస్ పార్టీ నుంచి వ్యతిరేకత రావడంతో బిజెపి ఎంపీ తేజస్వి సూర్య ఫైరయ్యారు. అప్పట్లో తెలంగాణ విభజన సమయంలో కనీస శాస్త్రీయ ప్రమాణాలు పాటించలేదని మండిపడ్డారు. బ్రిటిష్ వారు చేసిన దేశ విభజన కంటే కాంగ్రెస్ పార్టీ చేసిన ఏపీ విభజన దారుణంగా ఉందని వ్యాఖ్యానించారు. అంతటితో ఆగకుండా తెలంగాణను పాకిస్తాన్ లా విడదీశారు అంటూ కామెంట్ చేశారు

**కాంగ్రెస్ తీరుపై చర్చ..**

అయితే మరోసారి ఏపీ విభజన విషయంలో కాంగ్రెస్ పార్టీ అడ్డంగా బుక్ అయినట్లు అయింది. అప్పట్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలను, భవిష్యత్తును రాష్ట్ర విభజన సందర్భంగా అస్సలు పట్టించుకోలేదని లోక్సభలో గట్టిగానే చెప్పుకొచ్చారు తేజస్వి సూర్య. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే రాష్ట్రాన్ని ముక్కలు చేశారని కాంగ్రెస్ పార్టీని విమర్శించారు. అప్పట్లో ఈ విభజనను పార్లమెంటులో బిజెపి కూడా మద్దతు ఇచ్చిన విషయాన్ని మాత్రం ఆయన ప్రస్తావించలేదు. అయితే తెలంగాణ విభజన జరిగి 12 ఏళ్లు దాటి పోతున్న ఇంకా బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య కాంగ్రెస్ పార్టీని విమర్శించే క్రమంలో పాకిస్తాన్ తో పోల్చడం మాత్రం సంచలనంగా మారింది. దీనిపై కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు.. సభలో కాంగ్రెస్ పార్టీ మరింత దూకుడుగా వ్యవహరించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొత్తానికైతే ఈ రెండు బిల్లులు ఇప్పుడు బిజెపి వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టు పరిస్థితి మారింది.

# తమిళనాడులో కరుణానిధి, జయలలిత ప్రచారం!

ఇంటలిజెన్స్ ద్వారా ఆ ఇద్దరు నేత్రలను ప్రచార పర్వంలోకి దించుతున్నాయి. జయలలితతో పాటు కరుణానిధి గొంతులను ఏఐ టెక్నాలజీతో ఆడియోలుగా తయారుచేసిన రాజకీయ పార్టీలు వాటిని తమ ప్రచారంలో వాడుకుంటున్నాయి. కేవలం సభల్లో వారి వీడియోలు ప్రదర్శించడమే కాదు.. నేరుగా ఓటర్ల మొబైల్ ఫోన్ లకే వారి గొంతులతో కాల్స్ వెళ్లేలా చేస్తున్నాయి.

**ఆ ఇద్దరు నేతల ప్రభావం ఎక్కువ**

తమిళనాడు రాజకీయాల్లో కరుణానిధితో పాటు జయలలిత ప్రభావం ఎక్కువ. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ ఆ ఇద్దరు నేతలను గుర్తించుకుంటారు ప్రజలు. వృద్ధులతోపాటు పాతతరం కార్యకర్తలు తమ అభిమాన నాయకుల గొంతులను ఫోన్లో వినగానే ఆశ్చర్యపోతున్నారు. వణక్కం నేను జయలలితను మాట్లాడుతున్నాను అంటూ ఫోన్లో వినిపిస్తుంటే ఒక్కసారిగా మురిసిపోతున్నారు. అది రికార్డింగ్ అని స్పష్టంగా తెలుస్తున్న భావోద్వేగానికి గురవుతున్నారు. తమ ప్రియతమ నాయకులు మళ్లీ వచ్చి ఓట్లు అడుగుతున్నట్టుగా ఫీల్ అవుతున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కాల్స్ విన్న తర్వాత కొందరు భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టుకోవడం కనిపిస్తోంది.

## ప్రజానాడిని పట్టుకొని..

సాధారణంగా తమిళనాడులో విపరీతమైన రాజకీయ వ్యామోహం ఉంటుంది. అందుకే ప్రజల నాడిని పట్టుకున్న రాజకీయ పార్టీలు ఈ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రచారానికి దిగాయి. అధికార డిఎంకె కరుణానిధి గొంతుతో ప్రభుత్వ పథకాలను వివరిస్తుంటే.. ఏఐఏడీఎంకె జయలలిత గొంతుతో పార్టీ ప్రాముఖ్యతను గుర్తుచేస్తోంది. అయితే చనిపోయిన వారిని రాజకీయాల కోసం వాడుకోవడం ఏమిటంటే ప్రశ్న కూడా వినిపిస్తోంది. ఇది ఓటర్లను తప్పుదారి పట్టించడమే అవుతుందని వాదిస్తున్న వారు ఉన్నారు. కానీ అధికార ప్రతిపక్ష పార్టీలు మాత్రం అందులో తప్పేముందని ప్రశ్నిస్తున్నాయి. ప్రస్తుతం తమిళనాడులో హోరాహోరీ పోరు కొనసాగుతోంది. త్రిముఖ పోరు నెలకొంది. అంది వచ్చిన ఏ అవకాశాన్ని రాజకీయ పార్టీలు జారవిడుచుకోవడం లేదు. ఈ ఏఐ ప్రయోగం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం పాత తరం ఓట్లను పరిచయం చేసుకోవడమే. కొత్తగా వచ్చిన నేతలు తమ పూర్వీకుల అడుగుజాడల్లోనే నడుస్తున్నారని నిరూపించుకోవడానికి ఈ డిజిటల్ వారసత్వాన్ని వాడుకుంటున్నారు. గ్లామర్ తో పాటు టెక్నాలజీ రెండు కలిపిన ఈ కొత్త తరహా ప్రచారం తమిళనాడు ఎన్నికలకు దేశంలోనే అత్యంత ఖరీదైన ప్రక్రియగా గుర్తింపు సాధిస్తోంది.

# తెలంగాణ అంటే అంత చులకనా తేజస్వీ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఉద్యమాన్ని ఇండియా–పాకిస్థాన్ విభజనతో పోల్చడంపై జాగృతి అధ్యక్షురాలు కవిత మండిపడ్డారు. మిస్టర్ తేజస్వీ సూర్య.. తెలంగాణ ప్రజల 6 దశాబ్దాల ఆకాంక్ష అంటే నీకు అంత చులకనా? ఎంత ధైర్యం ఉంటే ఇక్కడి పోరాటాన్ని అంతలా కించపరుస్తావు? అంటూ నిప్పులు చెరిగారు. ఆరు దశాబ్దాల వివక్షకు వ్యతిరేకంగా, ఆత్మగౌరవం కోసం చేసిన ఈ మహోద్యమాన్ని తక్కువ చేసి మాట్లాడటం అజ్ఞానానికి పరాకాష్ట అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను కూడా తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలతో అవమానించారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇది కేవలం రాజకీయ విమర్శ కాదని, తెలంగాణ అస్తిత్వంపై జరిగిన దాడి అని ఆమె అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ఎవరు మాట్లాడినా సరే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీలపై కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ సమాజాన్ని



అవమానించేలా మీ పార్టీ ఎంపీ మాట్లాడుతుంటే.. మీరు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఈ వ్యాఖ్యలను మీరు సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. వెంటనే తేజస్వీ సూర్యతో క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడే సత్తా లేకపోతే, ఎంపీలుగా కొనసాగే అర్హత మీకు లేదని, వెంటనే పదవులకు రాజీనామా చేయాలని ఘాటుగా వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టడం కేంద్ర ప్రభుత్వ పెద్ద కుట్ర అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి, డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం కేంద్రం చేస్తోందని ఆమె విమర్శించారు. డీలిమిటేషన్ బిల్లుపై ఢిల్లీ వేదికగా కవిత మాట్లాడుతూ.. 'మహిళ బిల్లుకు డీలిమిటేషన్ బిల్లును లింక్ చేయటం పెద్ద కుట్ర. మహిళల భుజాలపై తుపాకీ పెట్టి డీలిమిటేషన్ బిల్లును కాల్చే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణకు రాజకీయ ప్రాధాన్యం తగ్గిస్తే ఊరుకునేది లేదు. ఒకవేళ డీలిమిటేషన్ పేరుతో తెలంగాణ సీట్ల సంఖ్యను తగ్గిస్తే, రాష్ట్ర ప్రయోజనాల కోసం మరో ఉద్యమం తప్పదు. మహిళా రిజర్వేషన్లలో కచ్చితంగా బీసీ సబ్ కోటా ఉండాలి. అప్పుడే వెనుకబడిన వర్గాల మహిళలకు చట్టసభల్లో సరైన ప్రాతినిధ్యం దక్కుతుంది' అని అన్నారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

చర్చనీయాంశమైంది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 9 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పార్టీ మారలేదని స్పీకర్ ప్రకటించిన 9 మంది ఎమ్మెల్యేల తో పాటు, స్వయంగా స్పీకర్ కూడా ఈ వ్యవహారంపై వివరణ ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. వీరంతా తమ వాదనలతో కూడిన కౌంటర్ అఫిడవిట్‌లను దాఖలు చేయాలని కోర్టు స్పష్టం చేసింది. జాబితాలో ఉన్న ఎమ్మెల్యేల్లో దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాష్‌గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి (సంజయ్), తెల్లం వెంకట్రావు ఉన్నారు. గతంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ఈ ఎమ్మెల్యేలు సాంకేతికంగా పార్టీ మారలేదని, వారు ఇంకా బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నారనే అర్థం వచ్చేలా స్పీకర్ తీర్పునిచ్చారు. అయితే, వారు బహిరంగంగానే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారని, ఇది రాజ్యాంగ విరుద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హైకోర్టును ఆశ్రయించారు. స్పీకర్ నిర్ణయం ఏకపక్షంగా ఉందన్నది వారి ప్రధాన వాదన. ఈ కేసులో లోతైన విచారణ అవసరమని భావించిన హైకోర్టు, తదుపరి విచారణను మే 6వ తేదీకి వాయిదా వేసింది. ఈలోగా ప్రతివాదులందరూ తమ కౌంటర్లను దాఖలు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ఆసక్తి రేపుతున్న ఈ కేసులో హైకోర్టు తీర్పు ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠ కలిగిస్తోంది. ఒకవేళ కోర్టు అనర్హత వేటు విషయంలో కఠినంగా వ్యవహరిస్తే, రాష్ట్రంలో ఉప ఎన్నికలు వచ్చే అవకాశం ఉంటుందా అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా ఉంది.

## కనిపించని బొత్స!

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** రాజకీయాలకు బొత్స గుడ్ బై చెప్పనున్నారా? ఆయన ఎందుకు సైలెంట్ గా ఉన్నారు? ఇటీవల పరిణామాలతో కలత చెందారా? లేకుంటే రాజకీయాల్లో కొనసాగ కూడదని భావించారా? పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. కొద్ది రోజుల కిందట ప్రెస్మీట్లో ఆయన బోరుగా విలపించిన సంగతి తెలిసిందే. అటు తర్వాత జరిగిన పరిణామాలతో ఆయన పెద్దగా కనిపించలేదు. దీంతో రాజకీయాలకు గుడ్ బై చెబుతారని పొలిటికల్ వర్గాల్లో టాక్ నడుస్తోంది.

**పిసిసి అధ్యక్ష హోదాలో**

కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చి పిసిసి అధ్యక్షుడు స్థాయికి ఎదిగారు బొత్స. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన ప్రోత్సాహంతో రాజకీయాల్లో బాగానే రాణించారు. 1999లో పార్లమెంట్ సభ్యుడు అయిన బొత్స.. తరువాత చీపురుపల్లి నుంచి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి రాజశేఖర్ రెడ్డి మంత్రివర్గంలో పని చేశారు. ఆయన అకాల మరణంతో ముఖ్యమంత్రి రేసులో నిలబడ్డారు. కానీ రాజశేఖర్ రెడ్డి వారసత్వం కోసం జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆయన కుటుంబం పోరాటం చేసింది. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డికి అవకాశం ఇవ్వాలని కోరింది. సహజంగానే ఇది బొత్స కు మింగుడు పడలేదు. ముఖ్యమంత్రి పదవిని సర్దుబాటు చేసే క్రమంలో బొత్సకు పిసిసి అధ్యక్ష పదవి ఇచ్చింది హై కమాండ్. అప్పటినుంచి జగన్మోహన్ రెడ్డి తో పాటు ఆయన కుటుంబ సభ్యులను విమర్శిస్తూ వచ్చారు బొత్స. కానీ అనుకోని రీతిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో బొత్స చేరాల్సి వచ్చింది. ఇప్పుడు దానిని హైలెట్ చేసేసరికి బొత్స తట్టుకోలేకపోయారు. మీడియా ముందు రోధించడానికి అదే కారణం.

**ఇరుకున పెట్టిన టిడిపి..**

అయితే తెలుగుదేశం పార్టీ బొత్స అప్పట్లో చేసిన ప్రకటనలతో పాటు వీడియోలను హైలెట్ చేస్తోంది. సహజంగానే దీని ప్రభావం బొత్సపై ఉంటుంది. తప్పనిసరి పరిస్థితుల్లో బొత్స విషయంలో అవకాశాలు ఇచ్చారు జగన్. కానీ తన ఇమేజ్కు డామేజ్ జరగడంతో బొత్స తట్టుకోలేకపోతున్నారు. పైగా విజయనగరం జిల్లాలో కూడా పరిస్థితులు ఏమంత అనుకూలంగా లేవు. అందుకే బొత్స సత్యనారాయణ రాజకీయ సన్యాసం తీసుకుంటారని.. రాజకీయాలనుంచి వైదొలుగుతారని ప్రచారం సాగుతోంది. అందుకు తగ్గట్టుగానే ఆయన పొలిటికల్ గా పెద్దగా యాక్టివ్ గా లేరు. దీంతో క్రమేపి ప్రచారం పెద్దది అవుతోంది.

## తెలంగాణలో 17 నుంచి 26కు ఎంపిల సంఖ్య

న్యూఢిల్లీ,ఏప్రిల్16(ఆర్ఎన్ఎ): డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఇది కావాలని చేస్తున్న ప్రచారంగా తిప్పికొట్టారు. ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరుగుతాయన్నారు. తెలంగాణలో 17 నుంచి 26కు పెరుగుతాయని చెప్పారు. కర్ణాటకలో 28 నుంచి 42కు, తమిళనాడులో 39 నుంచి 59కి, కేరళలో 20 నుంచి 30కి సీట్లు పెరుగుతాయని చెప్పారు. దక్షిణాది జనాభా శాతం కంటే ఎక్కువ సీట్లు పెరుగుతాయని పేర్కొన్నారు. విపక్షాలు అవాస్తవాలు చెబుతూ ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ సంబంధిత బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా అమిత్ షా ఈ వివరాలు వెల్లడించారు. జనాభా గణన పక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, కుల గణన నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని , ప్రస్తుతం గృహ గణన పనులు జరుగుతున్నాయని, జనాభా గణన జరిగినప్పుడు కుల గణన కూడా చేర్చుతామని ఆయన చెప్పారు. మత ఆధారిత రిజర్వేషన్ల ఆలోచనను అమిత్ షా తిరస్కరించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం ఆమోదయోగ్యం కాదని, మతం ఆధారంగా ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన చెప్పారు. రాజ్యాంగంలో అలాంటి అవకాశం లేదన్నారు. అఖిలేష్ యాదవ్ డిమాండ్లపై విమర్శలు చేస్తూ.. అఖిలేష్ యాదవ్ తన పార్టీ టికెట్లన్నీ ముస్లిం మహిళలకు ఇవ్వొచ్చని, ఆయన పార్టీకి ఎలాంటి సమస్యల ఉండదని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన అన్నారు.

## తేజస్వీ వ్యాఖ్యలు తెలంగాణను అవమానించడమే

### బేషరతుగా ఆయన క్షమాపణలు చెప్పాలి

### మాజీమంత్రి హరీష్ రావు డిమాండ్

హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. పార్లమెంట్ వేదికగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచిన తేజస్వి సూర్య వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దశాబ్దాల పోరాటం, వేలాది మంది యువతీ యువకుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణను, రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని మండిపడ్డారు. ఇవాళ బీఆర్ఎస్ ఎంపీలే గనుక సభలో ఉండి ఉంటే తేజస్వి సూర్య సంగతి తేల్చిపారేసేవారని హరీష్‌రావు అన్నారు. తెలంగాణ ఏర్పాటు పక్రియ రాజ్యాంగబద్ధంగా జరిగిందని గుర్తుచేసిన హరీశ్ రావు.. ఈ రాష్ట్రం నేడు దేశానికే ఆదర్శంగా నిలవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఒకవేళ తెలంగాణ ఏర్పాటు భారత్-పాక్ విభజన వంటిదే అయితే, ఆనాడు పార్లమెంట్‌లో బీజేపీ ఈ బిల్లుకు ఎందుకు మద్దతు ఇచ్చిందని ప్రశ్నించారు. గతంలో ప్రధాని మోదీ కూడా రాష్ట్ర ఏర్పాటుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ఇప్పుడు తేజస్వి సూర్య అదేబాటలో నడుస్తూ విషం చిమ్ముతున్నారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రం నుంచి ఎన్నికైన బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల మౌనాన్ని హరీశ్ రావు తీవ్రంగా తప్పుబట్టారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచి, ఢిల్లీ పెద్దల ముందు రాష్ట్ర గౌరవాన్ని తాకట్టు పెట్టడం సిగ్గుచేటని విమర్శించారు.

# అందరి చూపు జగిత్యాల వైపు!

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్. తనను ఓడించారన్న బాధ, ఆపై కాంగ్రెస్ పార్టీకి అందలం ఎక్కించారన్న కోపము తెలియదు కానీ.. శాసనసభకు సైతం హాజరుకావడం లేదు. అదిగో ఇదిగో అంటూ కెసిఆర్ బయటకు రావడం పై వార్తలు వచ్చాయి. కానీ అవి కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు జీవన్ రెడ్డి పార్టీలో చేరిక నేపథ్యంలో జరిగే బహిరంగ సభలో కెసిఆర్ కచ్చితంగా పాల్గొంటారు. అందుకే ఇప్పుడు అందరి చూపు జగిత్యాలపై పడింది.

**జీవన్ రెడ్డి తో పాటు భారీగా..**

కాంగ్రెస్ పార్టీ తో నాలుగు దశాబ్దాల బంధాన్ని తెంచుకున్నారు జీవన్ రెడ్డి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయ ఉద్దండుడుగా పేరు తెచ్చుకున్నారు. అటువంటి నేత గులాబీ పార్టీలో చేరుతుండడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది బిఆర్ఎస్. జీవన్ రెడ్డి తో పాటు వందలాది మంది ముఖ్య నేతలు, వేలాదిమంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గులాబీ పార్టీలో చేరనున్నాయి. ఇంతకాలం ఎవరినైతే వ్యతిరేకించారు జీవన్ రెడ్డి అదే కేసీఆర్ గూటికి చేరుతున్నారు. దీంతో జగిత్యాల సభలో కెసిఆర్ సంచలన ప్రకటనలు



చేయనున్నారు అన్న టాక్ వినిపిస్తోంది.

**జగిత్యాలకు ప్రత్యేక గుర్తింపు..**

తెలంగాణలో జగిత్యాలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడి నుంచి ఎటువంటి పోరాటం ప్రారంభించిన సక్సెస్. అందుకే కెసిఆర్ జగిత్యాలను తన తదుపరి కార్యాచరణకు వేదికగా ఎంచుకున్నారు. మహబూబ్నగర్ కు చెందిన ఇతర పార్టీల ప్రతినిధులు సైతం కేసీఆర్ నాయకత్వం కింద పని చేసేందుకు ముందుకు వస్తున్నట్లు సమాచారం. ఉత్తర తెలంగాణలో మొదలైన ఈ ఊపు దక్షిణ తెలంగాణకు కూడా వ్యాపించి.. రాబోయే రోజుల్లో గులాబీ పార్టీకి అనుకూలత చేకూరుస్తుందని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నమ్మకంగా చెబుతున్నాయి.

**సభకు భారీ జన సమీకరణ..**

మరోవైపు జగిత్యాల సభను కేటీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తున్నారు. భారీగా జన సమీకరణ చేయనున్నారు. ఇందుకు గాను నియోజకవర్గాల వారీగా సీనియర్ నేతలను ఇన్చార్జిలుగా నియమించారు. జగిత్యాలకు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కోరుట్లకు వేముల ప్రశాంత్ రెడ్డి, ధర్మపురికి ఎమ్మెల్సీ రవీందర్, వేములవాడకు బాల్క సుమన్, చొప్పదండికి పెద్ది సుదర్శన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఇక పర్యవేక్షణ బాధ్యతలను గ్యాదరి బాల మల్లు, మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డిలకు అప్పగించారు. లక్షలాది మందితో నిర్వహించే ఈ సభ ద్వారా తెలంగాణ రాజకీయాల దిశను మార్చాలన్న ఆలోచనతో గులాబీ పార్టీ శ్రేణులు ఉన్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# రాజకీయాలను వదిలే ప్రసక్తి లే!

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** ఇక రాజకీయాలు చాలు. ప్రత్యక్ష ఎన్నికల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. తన రాజకీయ వారసుడిగా కుమారుడు అమిత్ పేరును ప్రకటించారు. వచ్చే ఏడాది ఎమ్మెల్సీ పదవి ముగియనుండడంతో.. ఇక ప్రత్యక్ష ఎన్నికల నుంచి తప్పుకుంటారని అంతా భావించారు. కానీ సుఖేందర్రెడ్డి యూటర్న్ తీసుకున్నారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి బరిలో దిగుతానని స్పష్టం చేశారు. నల్గొండలో తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. తన ఆలోచనను మార్చుకున్నాను అని.. డి లిమిటేషన్ తో నల్గొండ జిల్లాలో పెద్ద ఎత్తున నియోజకవర్గాలు పెరగనున్న దృష్ట్యా మరోసారి పోటీ చేస్తానని వెల్లడించారు గుత్తా సుఖేందర్ రెడ్డి.

**కుమారుడు పేరు ప్రకటించి..**

ప్రస్తుతం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గా ఉన్నారు గుత్తా సుఖేందర్ రెడ్డి. తన బదులు రాజకీయ వారసుడిగా కుమారుడు పేరును ప్రకటించారు. కానీ డి లిమిటేషన్ తో పరిస్థితులు మారినట్టు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి నల్గొండ జిల్లాలో తమ కుటుంబ ప్రాబల్యం పోతుందని సుఖేందర్ రెడ్డి బాధతో ఉన్నారట. అందుకే నాలుగు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న తాను ఈ పరిస్థితుల్లో రాజకీయాలకు దూరంగా ఉండలేనని.. ఎన్నికల బరిలో దిగి ప్రజాసేవ కొనసాగిస్తానని చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఆర్థికంగా బలమైన కుటుంబాల వారు రాజకీయాల్లో ప్రవేశించే అవకాశం ఉందని.. వారికి సరైన మార్గంలో నడిపించేందుకు తనలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు సుఖేందర్ రెడ్డి. ఈ విషయంలో తనకు పివి నరసింహారావు, నీలం సంజీవరెడ్డి ఆదర్శప్రాయులుగా చెప్పుకొచ్చారు.

**యూటర్న్ వెనుక వ్యూహం..**

పక్కా వ్యూహంతోనే గుత్తా సుఖేందర్ రెడ్డి యూటర్న్ తీసుకున్నట్లు కనిపిస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రస్తుతం 12 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. డీ లిమిటేషన్ తో మరో ఆరు నియోజకవర్గాలు పెరగనున్నాయి. ప్రస్తుతం ఉన్న రెండు పార్లమెంటు స్థానాలకు తోడు మరో సీటు పెరిగే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో తన కుటుంబం రెండు చోట్ల పోటీ చేసేందుకు వ్యూహం పన్నుతున్నట్లు తెలుస్తోంది. సీనియారిటీ కోటాలో తను.. జూనియర్ కోటాలో తన కుమారుడు బరిలో దిగేందుకు ఇప్పటినుంచే ప్లాన్ చేసుకుంటున్నట్లు కనిపిస్తోంది. నియోజకవర్గాల పునర్విభజన జరిగిన మరుక్షణం నియోజకవర్గాల ఎంపిక చేసుకునే పనిలో ఉన్నట్లు సమాచారం. అందుకే ప్రత్యక్ష రాజకీయాలనుంచి తప్పుకున్నట్లు ప్రకటించినట్టే ప్రకటించి మళ్లీ యూటర్న్ తీసుకున్నారు గుత్తా సుఖేందర్ రెడ్డి.

**సుదీర్ఘ నేపథ్యం..**

తెలంగాణలో సీనియర్ మోస్ట్ లీడర్ గుత్తా సుఖేందర్ రెడ్డి. 1981లో గ్రామపంచాయతీ వార్డు మెంబర్గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1991లో నల్గొండ జిల్లా చిట్యాల్ సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికయ్యారు. 1995లో దేవరకొండ జడ్పిటిసి అయ్యారు. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ పాడి అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్గా కూడా ఎన్నికయ్యారు. 1999లో నల్గొండ ఎంపీగా విజయం సాధించారు. 2009లో సైతం అదే నల్గొండ నుంచి ఎంపీ అయ్యారు. 2014 నుంచి 2019 మధ్య 16వ లోక్సభ సభ్యుడిగా కొనసాగారు. తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరి 2019లో ఎమ్మెల్సీ అయ్యారు. 2021లో శాసనమండలి చైర్మన్గా పదవీ బాధ్యతలు చేపట్టారు. అయితే సుదీర్ఘకాలం రాజకీయాలు చేసిన తాను ఇకనుంచి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనని కొద్ది రోజుల కిందట ప్రకటించారు. తన రాజకీయ వారసుడిగా కుమారుడు పేరును తెరపైకి తెచ్చారు. కానీ ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజనతో తన కుటుంబ ప్రాతినిధ్యం పెంచుకోవాలని వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు గుత్తా సుఖేందర్ రెడ్డి.

# బీసీ ఆడబిడ్డల హక్కులు ప్రధాని మోడీకి కానరావా?

**బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్**

**హైదరాబాద్ ఏప్రిల్ 16,క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** దేశ రాజకీయాల్లో వెనుకబడిన వర్గాల ప్రతినిధిగా ఎదిగానని చెప్పుకునే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, అదే వర్గానికి చెందిన బీసీ ఆడబిడ్డల హక్కులను ఎందుకు విస్మరిస్తున్నారు అనే ప్రశ్నకు దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ తె పారు. మహిళా రిజర్వేషన్ల పేరుతో దొడ్డి దారిలో ఉన్నత వర్గాల మహిళలకు మాత్రమే అవకాశాలు కల్పించే కుట్ర జరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీసీ మహిళలకు ప్రత్యేక సబ్‌కోటా లేకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే, అది బీసీ సమాజానికి తీవ్రమైన అన్యాయం అవుతుందని స్పష్టం చేశారు. పార్లమెంటులో ఓబీసీ మహిళల పక్షాన గళం విప్పిన ప్రియాంక గాంధీ కి బీసీ సమాజం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ, అది బీసీ మహిళల న్యాయమైన హక్కుల కోసం ఒక కీలక స్వరంగా అభివర్ణించారు. జనగణన పూర్తికాకముందే డీలిమిటేషన్, మహిళా బిల్లులను ఆమోదించడం పూర్తిగా




అవివేకపూరితమైన చర్య అని ఆయన విమర్శించారు. బీసీల జనాభా ఖచ్చితంగా నిర్ధారించకుండా వారి రాజకీయ హక్కులను కేటాయించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు ఖరారు కాకుండా మహిళా రిజర్వేషన్లు అమలు చేయడం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే చర్య అని ఆయన అన్నారు. జనగణన అనంతరం నిర్ధారించబడే బీసీ జనాభాకు అనుగుణంగా రాజకీయ రిజర్వేషన్లు కేటాయించడం తప్పనిసరి అని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఉన్నట్లుగా హారిజంటల్ విధానంలో బీసీ రిజర్వేషన్లు ఖరారు చేయకుండా, వర్టికల్ పద్ధతిలో మహిళలకు 33% రిజర్వేషన్లు ఇవ్వడం బీసీల అవకాశాలను పూర్తిగా పక్కన పెట్టే నిర్ణయం అని విమర్శించారు. బీసీలకు కనీసం 27% రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా అమలు అయ్యేలా సవరణలు జరగకముందు మహిళా బిల్లు, డీలిమిటేషన్ ప్రక్రియలను ముందుకు తీసుకెళ్లడం అన్యాయం అని స్పష్టం చేశారు. బీసీల అవకాశాలను విస్మరించి మహిళా బిల్లుకు మద్దతు ఇచ్చే రాజకీయ పార్టీలకు భవిష్యత్తులో ప్రజలు గట్టి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీసీ సమాజాన్ని నిర్లక్ష్యం చేసే ఏ పార్టీ అయినా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి రాజకీయంగా నిలదొక్కుకోలేదని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ బీసీ వ్యతిరేక విధానాలపై బీసీ సమాజం ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం వచ్చిందని, బీసీలకు ద్రోహం చేసే ఏ రాజకీయ పార్టీ అయినా భూస్థాపితం కాక తప్పదని దాసు సురేష్ తీవ్రంగా హెచ్చరించారు.



## రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 16(క్రైమ్ మిర్రర్):** ఢిల్లీ లో గురువారం పార్లమెంట్ వేదికగా రాజ్యసభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డి (వేమన్న)కి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్.

## విద్యుత్ కార్మికుల సమ్మెకు బిఆర్ఎస్ మద్దతు: బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి డిమాండ్



**గండిపేట్. : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గం విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిసన్ ఉద్యోగుల సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించింది. ఆర్టిసన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తీక్ రెడ్డి ఇబ్రహీంబాగ్ డివిజన్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ ఆరు ప్రధాన డిమాండ్లతో కార్మికులు చేపట్టిన ఈ నిరసనలో ఆయన మాట్లాడుతూ.. విద్యుత్ రంగ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఆర్టిసన్ల పట్ల ప్రభుత్వం వివక్ష చూపడం సరైంది కాదని అన్నారు. ప్రాణాలకు తెగించి పని చేస్తున్న కార్మికులకు వేతనాల విషయంలో న్యాయం జరగాలని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్తీక్ రెడ్డితో పాటు నార్సింగి మున్సిపల్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, రాజేంద్రనగర్ మైనార్టీ ఇంచార్జి ముక్తార్, గణేష్ ముదిరాజ్, శ్రీకాంత్ రెడ్డి, చిరంజీవి రాజు తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యుత్ కార్మికులు హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు.కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు....

## ఆర్థిక సహాయం అందజేత

క్రైమ్ మిర్రర్ వలిగొండ:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పాలోజు నరసింహచారి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి,బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో10,000/పది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్నిఅందజేయడం జరిగింది.అదేవిధంగా గ్రామ మాజీ సర్పంచ్ కొమురెల్లి సరిత సంజీవరెడ్డి 50 కేజీల బియ్యం గూడూరు శేఖర్ రెడ్డి 25 కేజీల బియ్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ రాపోలు గోపి,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దంతూరి నరేష్ కుమార్ సీనియర్ నాయకులు కునపురి శ్రీశైలం పాశం పిచ్చిరెడ్డి దంతూరి యాదయ్య నారి సత్తయ్య పాలోజు బ్రహ్మచారి రావుల చిన్న పద్మా రెడ్డి రాపోలు నరేష్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ జిహెచ్ఎంసి జోన్ 118, 119 డివిజన్‌లకు బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా రాచమల్ల జయసింహ నియామకం

**గండిపేట్ క్రైమ్ మిర్రర్:** శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని 118 శంషాబాద్ మరియు 119 కొత్వాలుగూడ డివిజన్‌లకు తొండుపల్లి గ్రామానికి చెందిన రాచమల్ల జయసింహ ని బీఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. ఈ నియామక పత్రాన్ని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా రాచమల్ల జయసింహ మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి రెండు డివిజన్‌లకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించిన సబితా ఇంద్రారెడ్డి మరియు కార్తిక్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ కి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజుల్లో రెండు డివిజన్‌లలో పార్టీని మరింత బలోపేతం చేసి, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్వాలుగూడ డివిజన్ అధ్యక్షుడు కొనమొల్ల శ్రీనివాస్, శంషాబాద్ డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి, జిహెచ్ఎంసి సమన్వయకర్త బుచ్చిరెడ్డి, మహిళ అధ్యక్షురాలు పరమేశ్వరి, ప్రధాన కార్యదర్శి రాజేందర్, ప్యాక్స్ ఛైర్మన్



బురుకుంట సతీష్, రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్, మల్లేష్ ముదిరాజ్, హనుమంతు, పారందములు, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నేటి యువతరానికి క్రీడలు సాధారణం... ప్రతిభ అసాధారణం

### కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సింగ్ యాదవ్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (క్రైమ్ మిర్రర్) :** యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం, క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడం లక్ష్యంగా అడ్డగుట్ట సొసైటీ, జేఎన్‌టీయూ పరిసర ప్రాంతంలో ఒక కీలక అడుగు పడింది. విల్సన్ ఆధ్వర్యంలో "9కే స్పోర్ట్స్ క్లబ్" ఘనంగా ప్రారంభమైంది. ఈ స్పోర్ట్స్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సింగ్ యాదవ్ క్లబ్‌ను ప్రారంభించి యువతకు ప్రోత్సాహం అందించారు. యువతకు కొత్త దిశ ఈ 9కే స్పోర్ట్స్ క్లబ్ ద్వారా యువతకు క్రీడలలో శిక్షణ, మార్గదర్శకత్వం, ప్రోత్సాహంకంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సింగ్ యాదవ్ అందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చారు నిర్వాహకులు. కేవలం ఆటలకే పరిమితం కాకుండా, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్, ఆరోగ్యకరమైన జీవనశైలిని కూడా అలవాటు చేయించడమే ముఖ్య ఉద్దేశ్యం. ప్రతిభను ప్రోత్సహించే వేదిక ఈ క్లబ్ యువ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించుకునే మంచి వేదికగా నిలవనుంది. స్థానిక స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగడానికి ఇది బలమైన పునాది అవుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. ప్రజల ప్రశంసలు... ప్రాంతీయ ప్రజలు, యువత ఈ కార్యక్రమాన్ని హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరింతగా జరగాలని కోరుకుంటున్నారు."క్రీడలు సాధారణం కావచ్చు... కానీ వాటిలో ప్రతిభ చూపడం అసాధారణం!" ఈ నినాదంతో ప్రారంభమైన 9కే స్పోర్ట్స్ క్లబ్, యువత భవిష్యత్తుకు కొత్త వెలుగులు నింపనుంది.



# నార్సింగిలో సంతల నిలిపివేత

### హరీష్ రావును కలిసిన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** నార్సింగి సర్కిల్ పరిధిలో వారాంతపు సంతలు నిలిపివేయడంతో చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం రోజులుగా నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి విధించిన ఆంక్షల కారణంగా కూరగాయలు, నిత్యావసర వస్తువుల విక్రయాలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో తమ జీవనోపాధి దెబ్బతింటోందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యను స్థానిక వ్యాపారులు బిఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన ఆయన ఈరోజు ఉదయం మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే టీ. హరీష్ రావు ను కలిసి పరిస్థితిని వివరించారు. పేద వ్యాపారుల జీవనోపాధిని కాపాడే విధంగా సంతలను యథావిధి గా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్న వ్యాపారులపై ప్రభావం పడేలా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదని, సంతలు వెంటనే పునఃప్రారంభం కావాలని పేర్కొన్నారు.ఈ సమావేశం లో నార్సింగి అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, రాజేంద్ర నగర్ మైనార్టీ అధ్యక్షుడు ముక్తార్, శ్రీకాంత్ రెడ్డి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు ఈ అంశంపై సానుకూలంగా స్పందిం చినట్లు సమాచారం. త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని వ్యాపారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు......

## ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన- ప్రగతి నివేదిక

**చౌటుప్పల్, ఏప్రిల్ 16, క్రైమ్ మిర్రర్::** ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం చౌటుప్పల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయలో మండల ప్రత్యేక అధికారి పి. రవీందర్, ఎంపీడీవో బి సందీప్ కుమార్ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ ఛైర్మన్ ఆకుల ఇద్రసేనరెడ్డి, ఎంపీడీవో బి. సందీప్ కుమార్, తహసీల్దార్ వీరబాయి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు పరచడంలో ప్రభుత్వం, అధికారులు కీలక పాత్ర వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ జీ మన్మథ కుమార్, ట్రాఫిక్ సిఐ విజయమోహన్, ఎక్సైజ్ పోలీసు అధికారులు, వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఏ ఈ సతీష్, మండల విద్యాధికారి ఈ గురువారావు,మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు కే అలువేలు . గ్రామ సర్పంచులు, అన్ని శాఖల అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాలల సమస్యలపై చలో వరంగల్

### రాష్ట్ర మెడికో పేరెంట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ గూనుగుంట్ల శ్రీనివాస్ పిలుపు



**భువనగిరి, ఏప్రిల్ 16(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ మెడికల్ కాలేజీలలో సమస్యలపై మెడికో పేరెంట్స్ అసోసియేషన్ చలో వరంగల్ కు పిలుపునిచ్చింది. ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కళాశాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వరంగల్ లోని కాళోజి నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ముట్టడి కార్యక్రమం లో యావత్ తెలంగాణ మెడికల్ కళాశాలల పేరెంట్స్ పాల్గొనాలని మెడికో పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మల్లోజు సత్యనారాయణ చారి గురువారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా ప్రైవేట్ మెడికల్ కళాశాలలో బి, సి కేటగిరీలలో అధిక ఫీజులను వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన నిబంధనల ప్రకారం 4.5 ఏళ్లకే ఫీజులు వసూలు చేయాల్సి ఉండగా 5 ఏళ్లకు వసూలు చేస్తున్నారు. అంటే ఒక సీ క్యాటగిరిలో జాయిన్ అయిన విద్యార్థి నుండి 12 లక్షలు బి కేటగిరీలో జాయిన్ అయిన విద్యార్థులు నుండి ఆరు లక్షలు అదనంగా ఫీజు వసూలు చేస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి ఈ అదనంగా 209 కోట్లు వసూలు చేస్తున్న ప్రైవేట్ మెడికల్ కళాశాలల వైఖరికి నిరసనగా మెడికల్ పేరెంట్స్ అసోసియేషన్ ముట్టడికి పిలుపునిచ్చారు. ప్రైవేట్ కళాశాల జరుగుతున్న ఈ దోపిడీ గురించి గత వారం తెలంగాణ ఫీ రెగ్యులేటరీ ఛైర్మన్ కు సైతం ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రైవేట్ మెడికల్ కళాశాలలో ఏ కేటగిరీలో జాయిన్ అయిన విద్యార్థులకు సైతం ప్రభుత్వ నిబంధన ప్రకారం 60000 యూనివర్సిటీ ఫీజు తీసుకోవాలని మేనేజ్మెంట్ అదనంగా ఒక్కొక్క కళాశాలలో 1,50,000 1,20,000 ఇలా ఎవరికి ఇష్టం వచ్చిన రీతిలో వసూలు చేస్తున్నారు దీనికి నిరసనగా మెడికో పేరెంట్స్ అసోసియేషన్ చలో వరంగల్ పిలుపునిచ్చారు. వరంగల్ కేఎన్ఆర్ యూహెచ్ఎస్ వద్దకు ఈనెల 17వ తారీకు శుక్రవారం 10 గంటలకు మెడికల్ పేరెంట్స్ అధిక సంఖ్యలో పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మెడికో పేరెంట్స్ అసోసియేషన్ పిలుపునిచ్చింది.

# జైపూర్‌లో 'ప్రజా పాలన' సభ





**జైపూర్, ఏప్రిల్ 16 (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల 'ప్రజా పాలన' కార్యాచరణ ప్రణాళికపై జైపూర్ మండలంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.స్థానిక రైతు వేదికలో జరిగిన ఈ సభకు మండల ప్రత్యేక అధికారి,ఆర్డీఓ జి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.సభ ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని సభకు చదివి వినిపించారు.తర్వాత వివిధ శాఖల మండల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను వివరించారు.ప్రభుత్వ పథకాల అమలుపై సర్పంచులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,ప్రజా పాలన కార్యక్రమం ద్వారా గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారానికి వేగం చేకూరుతుందని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. సత్యనారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందుపట్ల పాపిరెడ్డి, తహసీల్దార్ వనజారెడ్డి,ఎంపీఓ శ్రీపతి బాపురావు, పీఆర్ ఏఈ బి. రాజ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ ఆర్. మహేందర్, మండల వ్యవసాయ అధికారి శివలీల, మెడికల్ ఆఫీసర్ ముస్తఫా, మండల విద్యాధికారి శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్వైజర్ సరోజ, హౌసింగ్ ఏఈ కాంక్ష, ఏపీఓ బాలయ్య, డీఆర్‌డీఏ సీసీ రాజన్నతో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.అలాగే సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, రోడ్డు భద్రత కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు,గ్రామ ప్రజలు హాజరయ్యారు.



# దోమల వృద్ధి అరికట్టాలి: కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,ఏప్రిల్ 16(క్రైమ్ మిర్రర్):** జిల్లాలో వ్యాధుల నియంత్రణకు దోమల వృద్ధిని అరికట్టడం అత్యవసరమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవనంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు వెక్టర్-బోర్న్ వ్యాధుల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మలేరియా,డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి నివారించేందుకు వైద్య శాఖ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ నిల్వ నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.మురుగు కాలువలు శుభ్రపరచడం,గుంతలు పూడ్చడం వంటి పనులను నిరంతరం చేపట్టాలని సూచించారు. పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు నిర్వహించి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే శుభ్రపరిచే పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు.వేసవిలో వడదెబ్బ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత,డీపీవో వెంకటేశ్వర్ రావు, మేయర్ దర్ణి మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తులసివనం సమీపంలో ఆటో డ్రైవర్లకు

# అరైవ్ అలైవ్ అవగాహన

రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో డ్రైవర్ల పాత్ర కీలకం

ఆటో డ్రైవర్లు యూనిఫామ్ తప్పనిసరిగా ధరించి... డ్రైవింగ్ లైసెన్స్ ను కలిగి ఉండాలి

కూకట్ పల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప




**కూకట్ పల్లి, ఏప్రిల్ 16 (క్రైమ్ మిర్రర్) :** రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలు మరింత వేగం అందుకుంటున్నాయి. "అరైవ్-అలైవ్" కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి ట్రాఫిక్ పోలీసులు గురువారం తులసివనం ప్రాంతంలో ఆటో డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తిమ్మప్ప మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ప్రతి రోజూ వందలాది ప్రయాణికులను తీసుకెళ్తుండటంతో, వారి భద్రతా బాధ్యత మరింత పెరుగుతుందని అన్నారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాల్సిన అవసరాన్ని వివరించారు. అలాగే చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్ ఉండటం ఎంత ముఖ్యమో స్పష్టంగా తెలియజేశారు. వీటి లేమి వల్ల జరిగే చట్టపరమైన ఇబ్బందులు, ప్రమాదాల సమయంలో ఎదురయ్యే నష్టాలను కూడా వివరించారు. అదేవిధంగా డ్రైవర్ల ఆరోగ్యం కూడా రోడ్డు భద్రతలో కీలకమని పేర్కొంటూ, కంటి పరీక్షల అవసరాన్ని ప్రత్యేకంగా గుర్తు చేశారు. సరైన దృష్టి లేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ పద్ధతులపై కూడా డ్రైవర్లకు అవగాహన కల్పించారు. రహదారిపై ఇతర వాహనాల కదలికలను ముందుగానే అంచనా వేసుకుంటూ జాగ్రత్తగా డ్రైవ్ చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ఆటోలకు సైడ్ మిర్రర్లు అమర్చడం, వాటిని సరిగ్గా ఉపయోగించడం ద్వారా వెనుక నుంచి వచ్చే వాహనాలను గమనించడం సులభమవుతుందని వివరించారు. ఈ అవగాహన కార్యక్రమానికి స్థానిక ఆటో డ్రైవర్లు మంచి స్పందన చూపారు. పోలీసులు చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు అభిప్రాయపడ్డారు. మొత్తంగా, రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు పోలీసులు చేపడుతున్న ఈ కార్యక్రమాలు ప్రమాదాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు.



# చౌటుప్పల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం


వలిగొండ రోడ్డులో బైకును కంటైనర్ ఢీకొట్టడంతో మహిళ మృతి...

మరో వ్యక్తికి తీవ్ర గాయాలు...



**చౌటుప్పల్,ఏప్రిల్ 16,క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రం, వలిగొండ రోడ్డు జాతీయ రహదారిపై ఓ కంటైనర్ బైకును ఢీ కొట్టడంతో అక్కడికక్కడే ఓ మహిళ మృతి చెందడంతో పాటు మరో వ్యక్తికి తీవ్ర గాయాల పాలైన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన ఇదం మల్లేష్ వివిధ కార్యక్రమాలకు వంటలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గురువారం రామన్నపేట మండలంలోని ఎన్నారం గ్రామంలో వంటలు చేసేందుకు యాదమ్మ అనే మహిళను వెంట తీసుకెళ్లాడు. పని ముగించుకొని అనంతరం మల్లేష్ ద్విచక్ర వాహనంపై యాదమ్మతో కలిసి చౌటుప్పల్ కు తిరుగు పయనమయ్యారు. గురువారం వీరు చౌటుప్పల్‌లోని వలిగొండ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారి దాటుతుండగా హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వెళ్లే కంటైనర్ లారీ ఢీ కొట్టింది. ఈ సంఘటనలో యాదమ్మ, మల్లేష్‌లు బైక్ పై నుండి ఎగిరి కింద పడిపోయారు. యాదమ్మ(50) కంటైనర్ లారీ టైరు కింద ఇరుక్కుపోగా అక్కడికక్కడే మృతి చెందింది. మల్లేష్(56)కు తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో మృతి చెందిన యాదమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చౌటుప్పల్ సీఐ మన్మధ కుమార్, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ నర్సిరెడ్డిలు తెలిపారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# ఇంటర్ బైపీసీలో 437/440 సాధించిన భూషరాజు దీపిక ...

ఎం జె పి సిఓఈ కళాశాలలో మొదటి సంవత్సరం లోనే మంచి ఫలితాలు ....

గత సంవత్సరమే సిఓఈ కళాశాలలో చేరిన దీపిక...

విద్యలో మంచి ఫలితాలు సాధిస్తున్న దీపిక...



**దేవరకొండ టౌన్ ఏప్రిల్ 16 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** దేవరకొండ పట్టణానికి చెందిన భూషరాజు దీపిక ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపిసి విభాగంలో 437/440 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్ ను సాధించింది. పేదరికం విద్యకు అడ్డు కాదని నిరూపిస్తూనే సరూర్నగర్ ఎం జె పి సి ఓ ఈ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించి సరస్వతీ రాష్ట్రస్థాయిలో ర్యాంకును సాధించింది. తల్లిదండ్రులు భూష రాజు రాములు మంగమ్మ లు సైతం తన కుమార్తె సాధించిన మార్కుల పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రశ్మిత విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసింది.

## రాజ్యసభ సభ్యుడిగా నితిన్ నబిన్ ప్రమాణ స్వీకారం

శుభాకాంక్షలు వెల్లువ

**గండిపేట్. : ( క్రైమ్ మిర్రర్ ):** రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసి దేశ సేవలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన నితిన్ నబిన్ గారికి హృదయపూర్వక అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. భారతీయ జనతా పార్టీని యువతకు మరింత చేరువ చేస్తూ, పార్టీని కొత్త దిశగా ముందుకు తీసుకెళ్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, నితిన్ నబిన్ నాయ కత్వం దేశాభివృద్ధికి దోహదం చేస్తుందని ఆకాంక్షించారు.



# విద్యుత్ కార్మికుల సమ్మె 9వ రోజుకు చేరిక

## సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ జోక్యం కోరిన బీఆర్ఎస్ నాయకులు



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** తెలంగాణ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్‌లో ఆర్టిసన్లు, అవుట్‌సోర్సింగ్ మరియు పీస్ రేట్ విధానంలో పనిచేస్తున్న దినసరి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. రెగ్యులరైజేషన్ లేకుండా, ఉద్యోగ భద్రత లేకుండా, తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఈ కార్మికులు విద్యుత్ ప్రసార వ్యవస్థ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రస్తుతం సేవలందిస్తున్న సుమారు 19,000 మంది కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.ఇదే సమయంలో సమస్య పరిష్కారంపై చర్చలు ప్రారంభించకుండా ఎస్మా అమలు చేయడం, ప్రమాద బీమా నిలిపివేయడం, ఉద్యోగాల నుంచి తొలగింపు హెచ్చరికలు ఇవ్వడం వంటి చర్యలు ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మణికొండ బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రికి ఫిర్యాదు పత్రం అందజేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలని, తక్షణ చర్చలు ప్రారంభించాలని, బలవంతపు చర్యలను ఉపసంహరించాలని, సమస్యకు న్యాయమైన పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను సానుభూతితో పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల విశ్వాసం పెరుగుతుందని బీఆర్ఎస్ అధ్యక్షులు సీతారం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, యాలల కిరణ్, భానుచందర్, సుమనళిని తదితరులు పేర్కొన్నారు....



# ఎంజీఐటీ కంప్యూటర్ శాస్త్రం అధ్యాపకుల సేవా కార్యక్రమం

### ట్రస్ట్‌కు నగదు, నిత్యావసరాల అందజేత

**గండిపేట్. : ( క్రైమ్ మిర్రర్ ):** మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ)లోని కంప్యూటర్ శాస్త్రం మరియు ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకులు సామాజిక బాధ్యతలో భాగంగా ఆదర్శప్రాయ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. విభాగానికి చెందిన అధ్యాపకులు కలిసి రూ. 32,100 నగదు సహాయంతో పాటు 25 కిలోల బియ్యం, 26 కిలోల గోధుమ పిండి, 5 కిలోల పప్పు మరియు ఇతర నిత్యావసర సరుకులను సేకరించి, హైదర్షాకోటలోని కస్తూర్బా గాంధీ జాతీయ స్మారక ట్రస్ట్‌కు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన విభాగాధిపతి డా. సి.ఆర్.కె. రెడ్డి మరియు కళాశాల ప్రధానాచార్యులు డా. జి. చంద్ర మోహన్ రెడ్డి కి అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ప్రతినిధులు ఈ సహాయానికి ధన్యవాదాలు తెలియజేస్తూ, అధ్యాపకుల సేవా భావాన్ని ప్రశంసించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సేవా స్ఫూర్తిని పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు.

# అరైవ్ అలైవ్" ప్రచారం

### 4వ రోజు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం




**గండిపేట్. : ( క్రైమ్ మిర్రర్ ):** రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ ప్రచారం నాలుగో రోజు సందర్భంగా బుద్వేల్ ప్రాంతంలో వాటర్ ట్యాంకర్ డ్రైవర్లకు, ఆరాంఘర్ జంక్షన్ వద్ద ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డ్రైవర్ల వాహనాలకు సంబంధించిన చెల్లుబాటు అయ్యే పత్రాలను పరిశీలించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. అధిక వేగం మరియు నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. అలాగే, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ నిర్వహణ, బీమా (ఇన్సూరెన్స్) ఉండాల్సిన అవసరం, వెనుక వీక్షణ అద్దాలు (రియర్ వ్యూ మిర్రర్స్) ఉపయోగం వంటి ముఖ్యమైన అంశాలపై డ్రైవర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరాంఘర్ జంక్షన్‌లోని ఓపీటీఎక్స్ కంటి ఆసుపత్రిలో డ్రైవర్లకు కంటి పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ చి.హెచ్. రాజు , పోలీస్ సిబ్బంది, డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్ సైఫ్ మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు జన్మదిన వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 16(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక చౌరస్తాలో కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించిన ఘనంగా నిర్వహించారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం మండల ప్రజలు ,సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన సమావేశంలో సిపిఐ(ఎం) ఆందోళన, అధికారుల నిలదీత





### రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో::** నేలకొండపల్లి మండలంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక శ్రీకర గార్డెన్లో జరుగుతున్న ప్రజాపాలన మండల స్థాయి సమావేశాన్ని తెలంగాణ రైతు సంఘం, సిపిఐ(ఎం) ప్రతినిధి బృందం అడ్డుకుంది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను నిలదీశారు. సమావేశానికి అడ్డుగా కూర్చుని నినందించారు. మండలంలో ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను అవసరమైన అన్ని గ్రామాలలో తక్షణమే ఏర్పాటు చేయాలని, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టించి అనేక వ్యయ ప్రయాసల కోర్చి పంటలు పండిస్తే ప్రభుత్వం తగిన మద్దతు ధరలు చెల్లించకపోవడం దారుణం అన్నారు. మండలంలో అరకొరగా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అధికారులు, సంబంధిత నిర్వాహకులు నాణ్యతా ప్రమాణాల పేరుతో కోత విధిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న అసమర్థ విధానాల ఫలితంగా ఎండనక, వాననక రాత్రింబవళ్లు చెమటోడ్చి కష్టపడుతూ దేశానికి అన్నం పెట్టే అన్నదాత పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. కొనుగోలు కేంద్రాలలో ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పి) రైతన్న దరి చేరడం లేదన్నారు. ఇదే అదునుగా భావించిన దళారులు గత్యంతరం లేక తమను ఆశ్రయించిన రైతుల ధాన్యం మొక్కజొన్నలకు ధరలు తగ్గించి అందిన కాడికి దండుకుంటూ రైతులను నిలువున ముంచుతున్నారన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి అవసరమైన అన్ని గ్రామాలలో ధాన్యం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు తరలించిన రైతుల ధాన్యం, మొక్కజొన్నలను ఎటువంటి షరతులు లేకుండా రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి తగిన మద్దతు ధరను చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం), తెలంగాణ రైతు సంఘం నాయకులు రచ్చ నరసింహారావు, ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, రాసాల నవీన్, బొడ్డు మధు, పొన్నం శివరాజు, మంకెనపల్లి నరసింహారావు, సర్పంచులు ఏలూరి రామారావు, బొడ్డు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిలో వరి కొనుగోలు కేంద్రాలపై అధికారుల తనిఖీలు -- రైతులకు కీలక సూచనలు

### 17% తేమతో నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించిన ఏ డి ఏ వేణుగోపాల్

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలంలో వరి కొనుగోలు కేంద్రాలను మునుగోడు ఏ డి ఏ వేణుగోపాల్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గట్ల మల్లెపల్లి గ్రామంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, ధాన్యం నాణ్యతపై సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురాకముందు కల్లాల వద్దనే బాగా ఆరబెట్టుకోవాలని సూచించారు. ముఖ్యంగా ధాన్యంలో తేమ శాతం 17% లోపే ఉండేలా చూసుకోవాలని, అలాగే తాలు (వడ్లు) లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని రైతులకు సూచించారు. నాణ్యమైన ధాన్యం అందిస్తేనే సరైన ధర లభిస్తుందని తెలిపారు.అలాగే కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బండారి శివ, నాంపల్లి ఫెడ్ ఫార్మర్, రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ సీఈఓ పి. మాధవరెడ్డి, డైరెక్టర్ ఎమ్ గిరిబాబు పలువురు రైతులు పాల్గొన్నారు.




# నాణ్యతా ప్రమాణాలతో ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలి

### నాణ్యతలో తేడాలు వస్తే బాధ్యులపై చర్యలు

### కోదాడ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**కోదాడ ఏప్రిల్ 16 ( క్రైమ్ మిర్రర్)** ప్రజా సంక్షేమలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఇందులో భాగంగానే కోదాడ 100 పడకల అసూపత్రిని నిర్మిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. గురువారం కోదాడ ఏరియా అసూపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోదాడ 100 పడకల ఆసుపత్రిని నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలలో రాజీ పడొద్దని నాణ్యతలో ఏమైనా తేడాలు ఉంటే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు ఇబ్బంది కలగకుండా మెట్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాల న్నారు. ఆస్పత్రికి సరిపడా పారిశుద్ధ్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ఆసుపత్రుల్లో గర్భిణిలకు సాధారణ ప్రసవం జరిగేలా చుడాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, డిసిహెచ్ఎస్ చంద్రశేఖర్, ఆస్పత్రి సూపర్డెంట్ దశరథ నాయక్, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసిల్దార్ వాజిద్ అలీ, డాక్టర్లు పద్మావతి, నరసింహ, లక్ష్మణ్, మెడికల్ ఈఈ రాజశేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డిలో జాబ్ మేళాల సందడి

## 35 మందికి ఉద్యోగాలు నిరుద్యోగ యువతకు వరంగా ఉపాధి అవకాశాలు... భారీ స్పందన





**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 16:** జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా నిర్వహిస్తున్న జాబ్ మేళాలకు విశేష స్పందన లభిస్తోంది. తాజాగా తారా ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించి, 35 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపారు. కళాశాల టి.ఎస్.కే.సి., టాస్క్ మరియు ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో, కోవలెంట్ లాబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఈ మేళా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి 80 మందికి పైగా నిరుద్యోగ యువత హాజరుకాగా, అందులో 35 మంది ఉద్యోగాలకు ఎంపిక కావడం విశేషం. విద్యార్థులకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ సంస్థలతో కలిసి మరిన్ని జాబ్ మేళాలను నిర్వహిస్తామని చెప్పారు. ఇదే సమయంలో జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 18న మరో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు అధికారులు వెల్లడించారు. సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ మేళాలో హైదరాబాద్‌కు చెందిన జుంబోటైల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ పాల్గొని వివిధ పోస్టులకు నియామకాలు చేపట్టనుంది. ఇంటర్, డిగ్రీ, ఎస్ఎస్సీ మరియు అంతకంటే పై విద్యార్హత కలిగిన 18 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల అభ్యర్థులు అర్హులని అధికారులు తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ.18,000 నుంచి రూ.20,000 వరకు వేతనం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ వినోద్, టి.ఎస్.కే.సి కన్వీనర్ డాక్టర్ సుచిత్ర సింగ్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వాణి, టాస్క్ అధికారులు శ్రీనివాస్, మానస్, కోవలెంట్ లాబొరేటరీస్ ప్రతినిధులు మహేష్ రెడ్డి, అరుణ్ పాల్గొన్నారు.

## వేసవి కాలం భద్రత పోలీస్ వారి సూచనలు



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** వేసవి కాలంలో ఇంటి మీద (టెర్రస్‌పై) లేదా బయట నిద్రించే సమయంలో దొంగతనాలు నివారించేందుకు వలిగొండ పోలీస్ సూచనలు

1. రాత్రి నిద్రించే ముందు ఇంటి ప్రధాన తలుపులు,కిటికీలు బిగించి పెట్టాలి.
2. టెర్రస్‌పై నిద్రిస్తే మెట్లు/ప్రవేశ మార్గాలకు తలుపు వేసి తాళం పెట్టాలి.
3. ఇంటి బయట సరిపడా లైటింగ్ ఉండేలా చూడాలి -- చీకటి ప్రదేశాలు లేకుండా చూడండి.
4. మొబైల్ ఫోన్లు, నగదు, బంగారం వంటి విలువైన వస్తువులు బయట ఉంచకండి.
5. అపరిచిత వ్యక్తులు ఇంటి పరిసరాల్లో తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.
6. గ్రామ రక్షక దళాల సభ్యులు రాత్రి పహారా నిర్వహించాలి.గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు/వాహనాలపై నిఘా ఉంచాలి.పోలీసులతో సమన్వయం చేసుకుని సమాచారం వెంటనే చేరవేయాలి.ప్రజల్లో భద్రతపై అవగాహన కల్పించాలి
7. ఇంటి చుట్టూ ఉన్న గోడలు, గేట్లు సరిగా ఉన్నాయో పరిశీలించండి.
8. అవసరమైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి.
9. రాత్రి సమయాల్లో అనుమానాస్పద శబ్దాలు వినిపిస్తే బయటకు ఒంటరిగా వెళ్లకుండా జాగ్రత్త పడండి.
10. అత్యవసర పరిస్థితుల్లో 112 లేదా పోలీస్ స్టేషన్‌కు కాల్ చేయండి.

మీ భద్రత --మీ చేతుల్లోనే ఉంది, జాగ్రత్తగా ఉండండి, సురక్షితంగా ఉండండి.

ఎస్ఐ యుగేందర్ గౌడ్
8712662484
8712662810

## మృతి రాలి కుటుబానికి ఆర్ధిక సహాయం

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నేరళ్ల పల్లి గ్రామానికి షేక్ గోరిబి అనారోగ్యం కారణంగా గురువారం మరణించడం జరిగినది. విషయం తెలుసుకున్న మన మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫ్ఫార్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్య క్రియలకు ఖర్చుల నిమిత్తం 10,000/- రూపాయలు ఆర్ధిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రమేష్, గొర్ల అంజయ్య , దేవలయ కమిటి చైర్మన్ ఎడ్ల శ్రీరాములు, వైస్ చైర్మన్ మాద రమేష్ దేవాలయ కమిటీ సభ్యులు దాసరి చంద్రయ్య, రాచకొండ జంగయ్య, ఆక యాదయ్య, వార్డు సభ్యులు మేకల రాజు, మాద వెంకటేష్ , కామల్ల బాబు,ఆక నరసింహ, ముఖ్య నాయకులు షేక్ జానీ, షేక్ హుస్సేన్,పల్లే క్షేత్రయ్య, బచ్చన బోయిన కొండలు, చాంద్ పాషా, హుస్సేన్, నక్కనవోని కొండలు, మొర నర్సమ్మ, కొన్రెడ్డి రాములు, మదగోని మారయ్య, శ్రీశైలం, ఎరుకల శ్రీశైలం, బొడ్డోజు మురళి, పరిపూర్ణాచారీ, గొర్ల సత్తి, తదితర కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.







## పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై రాష్ట్రపతికి ప్రతినిధిత్వ పత్రం సమర్పణ : ది సిటిజన్స్ కౌన్సిల్

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై సైబరాబాద్‌కు చెందిన ది సిటిజన్స్ కౌన్సిల్ భారత రాష్ట్రపతికి ప్రతినిధిత్వ పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గే అవకాశంపై ఆందోళన వ్యక్తం చేశారు.దేశ ఆర్థిక అభివృద్ధి, పన్నుల చెల్లింపులు, జనాభా నియంత్రణలో దక్షిణ రాష్ట్రాలు ముందంజలో ఉన్నప్పటికీ, కేవలం జనాభా ఆధారంగా లోక్‌సభ స్థానాల పునర్విభజన జరిగితే ఈ రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 81, 82 ప్రకారం పునర్విభ జన జరగాల్సి ఉన్నా, జనాభా నియంత్రణలో ముందున్న రాష్ట్రాలకు నష్టం కలగకుండా ఈ ప్రక్రియను 2026 తర్వాతికి వాయిదా వేసిన విషయం గుర్తు చేశారు. అయితే భవిష్యత్తులో పునర్విభజన జరిగితే ఉత్తర భారత రాష్ట్రాలకు అధిక ప్రాతినిధ్యం లభించి, పార్లమెంట్‌లో శక్తి సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 17 లోక్‌సభ స్థానాల ప్రాధాన్యం తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కౌన్సిల్ పలు డిమాండ్లు చేసింది. పునర్విభజన ప్రక్రియను వాయిదా వేయడం, జనాభాతో పాటు ఆర్థిక--సామాజిక అభివృద్ధి ప్రమాణాలను పరిగణలోకి తీసుకోవడం, ఏ రాష్ట్ర ప్రాతినిధ్యం తగ్గకుండా చర్యలు చేపట్టాలని కోరింది.దేశ ఐక్యత, సమగ్ర అభివృద్ధి కోసం సమతుల్య ఫెడరల్ వ్యవస్థను కాపాడాలని కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, ప్రధాన కార్యదర్శి ఆరిఫ్ మొహమ్మద్, సభ్యులు కృషీద్, మల్లికార్జున, శాఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## తేజస్వీ సూర్య వ్యాఖ్యలు తెలంగాణ అస్తిత్వానికే అవమానం : కప్పాటి పాండురంగారెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును భారత్-పాకిస్థాన్ విభజనతో పోల్చుతూ బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని, నాలుగు కోట్ల ప్రజల మనోభావాలను తీవ్రంగా గాయపరిచేలా ఉన్నాయని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం విలేఖరులతో మాట్లాడిన ఆయన, ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు.?తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, దేశ అత్యున్నత చట్టసభ అయిన పార్లమెంటులో పూర్తి ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా జరిగిన ప్రక్రియ. దీనిని మత ప్రాతిపదికన, తీవ్ర రక్తపాతంతో కూడిన దేశ విభజనతో పోల్చడం తేజస్వీ సూర్య చారిత్రక అజ్ఞానానికే కాక, భారత రాజ్యాంగాన్ని అవమానించడమే అవుతుందని పాండురంగారెడ్డి మండిపడ్డారు. ?త్యాగాల గడ్డపై చులకన భావం ?దశాబ్దాల పాటు విద్యార్థులు, యువకులు, రైతులు తమ ప్రాణాలను, భవిష్యత్తును పణంగా పెట్టి సాగించిన మహోన్నత పోరాట ఫలితం నేటి తెలంగాణ అని ఆయన గుర్తు చేశారు. ఉద్యమకారుల త్యాగాలను, ప్రజల ఆకాంక్షలను చులకన చేస్తూ మాట్లాడటం ఒక పార్లమెంట్ సభ్యుడి బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ప్రాంతీయ ఆకాంక్షలను గుర్తించడం భారత సమాఖ్య స్ఫూర్తిలో భాగం, కానీ దానిని అపహాస్యం చేయడం గర్హనీయం అని పేర్కొన్నారు.?తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇప్పటికే ఈ అంశంపై స్పందిస్తూ, తెలంగాణ నుండి ఎన్నికైన బీజేపీ ఎంపీలు ఈ విషయంలో మౌనం వీడాలని, తేజస్వీ సూర్యతో వెంటనే క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేసిన విషయాన్ని పాండురంగారెడ్డి గుర్తు చేశారు. ఉద్యమకారుల ఆత్మగౌరవంతో ఆడుకుంటే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. ?తెలంగాణ సమాజానికి, ఉద్యమకారులకు తేజస్వీ సూర్య వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి. ?పార్లమెంట్ గౌరవాన్ని తగ్గించేలా చేసిన ఈ వ్యాఖ్యలను తక్షణమే పార్లమెంట్ రికార్డుల నుండి తొలగించాలి. ?తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన బీజేపీ ఎంపీలు తమ పార్టీ సహచరుడి వ్యాఖ్యలను ఖండించి, రాష్ట్ర ప్రయోజనాల కోసం నిలబడాలి. ?తెలంగాణ అస్తిత్వంపై దాడి చేసే ఏ శక్తినైనా ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటామని కప్పాటి పాండురంగారెడ్డి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# ఆర్టిజన్ కార్మికులపై బెదిరింపులు మానుకోవాలి: ఐఎఫ్‌టీయూ

### విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారానికి డిమాండ్




**శ్రీరాంపూర్,ఏప్రిల్ 16(క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను బెదిరించే విధానాన్ని ప్రభుత్వం తక్షణమే మానుకోవాలని ఐఎఫ్ టియూ నాయకులు డిమాండ్ చేశారు. గోదావరిఖని బొగ్గుగని కార్మిక సంఘం ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ డివిజన్ కార్యాలయంలో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు డి. బ్రహ్మానందం మాట్లాడుతూ, రాష్ట్రంలో అత్యవసర విభాగమైన విద్యుత్ శాఖలో పనిచేస్తున్న సుమారు 20 వేల మంది కాంట్రాక్టు కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెలోకి వెళ్లారని తెలిపారు.సమ్మెలో పాల్గొంటున్న కార్మికులను టర్మినేట్ చేస్తామని ప్రభుత్వం బెదిరించడం తగదని విమర్శించారు.ఆర్టిజన్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఈ సమ్మెకు కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమేనని అన్నారు. విద్యార్హతల ఆధారంగా ఆర్టిజన్ ఉద్యోగులను కన్వర్షన్ చేయడం, ఏపీఎస్ఈసీ నిబంధనలు అమలు చేయడం,టీజీ ఎన్పీడీసీఎల్‌ను టీజీ ఎస్పీడీసీఎల్‌లో విలీనం చేయడం,2016 డిసెంబర్ 4కు ముందు పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించడం,పీస్ రేట్ కార్మికులకు జీవో 11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయడం, 2016 పీఆర్సీ అమలు చేయడం వంటి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్టిజన్ కార్మికులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, సమ్మెను కొనసాగిస్తున్న కార్మికులకు ఐఎఫ్‌టీయూ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు శంకరి సత్యం, కొదురుపాక సదానందం, జగన్నాథ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు అసహ్యాం

### బీజేపీ ఎంపీ వెంటనే క్షమాపణ చెప్పాలి

### బీఆర్ఎస్ న్యాయక్కుడు మంచర్ల శ్రీనివాస్



**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ గౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు అసహ్యాం , బీజేపీ ఎంపీ వెంటనే క్షమాపణ చెప్పాల బీఆర్ఎస్ నాయకుడు మంచర్ల శ్రీనివాస్ అన్నారు. శంషాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచర్ల శ్రీనివాస్, బీజేపీ ఎంపీ తేజస్వీ సూర్య పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని దేశ విభజనతో పోల్చడం చరిత్రను తప్పుదోవ పట్టించే చర్యగా ఆయన అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రం అనేది ప్రజల దీర్ఘకాలిక పోరాటం ఫలితమని, వేలాది మంది అమరవీరుల త్యాగాలతో సాధించిన స్వాభిమాన సంకేతమని శ్రీనివాస్ పేర్కొన్నారు. అలాంటి గొప్ప చరిత్రను వక్రీకరించేలా మాట్లాడటం తెలంగాణ ప్రజల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందని అన్నారు. భారత రాజ్యాంగ పరిధిలో, పార్లమెంట్ ఆమోదంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేస్తూ, దీనిపై సరైన అవగాహన లేకుండా బీజేపీ ఎంపీ ఈ వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని విమర్శించారు. బీజేపీ నాయకులు తెలంగాణపై అపోహలు సృష్టించే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు.తెలంగాణకు చెందిన బీజేపీ ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఈ వ్యాఖ్యలను ఖండించాలని డిమాండ్ చేశారు. తేజస్వీ సూర్య తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని తెలంగాణ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని, అలాగే బీజేపీ పార్టీ తన అధికారిక వైఖరిని వెల్లడించాలని కోరారు. లేకపోతే ప్రజాస్వామ్య మార్గంలో తెలంగాణ ప్రజలు తగిన విధంగా స్పందిస్తారని హెచ్చరిస్తూ, తెలంగాణ గౌరవంపై ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమని పేర్కొన్నారు.

# మండల అభివృద్ధిపై అధికారుల సమీక్ష

ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక సమావేశంలో శాఖల నివేదికల సమర్పణ

గృహాలు, పింఛన్లు, రైతు భరోసా సహా పథకాల అమలుపై వివరాలు

రోడ్డు భద్రత, విద్య, ఆరోగ్యంపై అధికారుల అవగాహన సూచనలు







## గొల్లపల్లిలో ఘనంగా 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' మండల స్థాయి సమావేశం..!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతుల కల్పనపై విస్తృత సమీక్ష.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ 16న గొల్లపల్లి మండలంలోని ముస్కు శ్యాంసుందర్ ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి సమావేశం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మండల ప్రత్యేక అధికారి ఎస్. కిషోర్ హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

**సమీక్షించిన ప్రధాన అంశాలు:**

ఈ సమావేశంలో గ్రామాల వారీగా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సంక్షేమ పథకాలైన:

- రైతు భరోసా.?రైతు రుణమాఫీ.?ఇందిరమ్మ ఇళ్లు.?కొత్త రేషన్ కార్డులు.?మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు
- తదితర పథకాల అమలు తీరుపై, వాటిని అర్హులకు చేర్చడంలో క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

**సమస్యల పరిష్కారానికి పెద్దపీట:**

- గ్రామ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న పలు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులతో ప్రజాప్రతినిధులు చర్చించారు. ప్రధానంగా పారిశుధ్యం మెరుగుదల, విద్యుత్ (వీధి) దీపాల ఏర్పాటు, నిరంతర తాగునీటి సరఫరా లాంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకొని, వాటి సత్వర పరిష్కారానికి మండల స్థాయి అధికారులు దిశానిర్దేశం చేశారు.

**పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు:**

ఈ కార్యక్రమంలో మండల స్థాయి ఉన్నతాధికారులు మరియు సిబ్బంది విశేషంగా పాల్గొన్నారు.

- ఎన్. రవీందర్ రావు (ఎంపీడీవో)
- ఎండీ మజీద్ (తహసీల్దార్, గొల్లపల్లి)
- కె. కళ్యాణ్ రెడ్డి (ఏఈఈ - పీఆర్ అండ్ ఆర్డీ)
- డి. ప్రదీప్ కుమార్ (ఎంపీఓ)
- లక్ష్మీప్రసన్న (ఆర్డబ్ల్యూఎస్ ఏఈ)
- సీహెచ్ రాజన్న (ఎంఈఓ)
- కరుణ (ఏఓ)?శ్రీకాంత్ (మండల వైద్యాధికారి)
- వీరితో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తదితర ప్రజాప్రతినిధులు పాల్గొని ఈ 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' సమావేశాన్ని విజయవంతం చేశారు.

## చిలుకవాడ అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ్ పక్వాడా'.. ఈసీసీఈపై అవగాహన...!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** ఆటపాటలతోనే చిన్నారుల సంపూర్ణ వికాసం: సీడీపీఓ మమత.పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వకండి: కౌన్సిలర్ రాగుల ప్రదీప్?జగిత్యాల: పట్టణంలోని 3వ వార్డు చిలుకవాడ అంగన్వాడీ కేంద్రంలో 'పోషణ్ పక్వాడా' కార్యక్రమంలో భాగంగా ముందస్తు బాల్యదశ సంరక్షణ, విద్య (జుజజజు) పై అవగాహన సదస్సు నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ రాగుల ప్రదీప్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జగిత్యాల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ మమత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.?ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ ఎడ్యుకేషన్ (జుజజజు)లో భాగంగా పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందించడం ద్వారా వారిలో శారీరక, మానసిక వికాసంతో పాటు కండరాల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. బిడ్డ పుట్టినప్పటినుంచి ఎదుగుదల (మైలురాళ్ల)ను ఎప్పటికప్పుడు గమనించాలని, ఏవైనా లోపాలు ఉంటే వెంటనే గుర్తించి తగిన చికిత్స ఇప్పించాలని తల్లులకు సూచించారు. గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కౌన్సిలర్ ప్రదీప్ ఏమన్నారంటే: చిన్నారులకు మొబైల్ ఫోన్ల వాడకాన్ని వీలైనంత మేర తగ్గించాలని తల్లులకు సూచించారు. తల్లులు, పిల్లలు సమతుల్యమైన ఆహారం తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడీ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలను క్రమం తప్పకుండా కేంద్రానికి పంపాలని కోరారు.?ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ కవితారాణి, అంగన్వాడీ టీచర్లు పవిత్ర, జ్యోతి, ఏఎన్ఎం శిరీష, ఆయాలు, తల్లులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 16:** మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ అధ్యక్షతన జరిగిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల పనితీరు నివేదికలను సమర్పించారు.మండల వైద్యాధికారి డాక్టర్ ఎస్కే మొయిద్ మాట్లాడుతూ.. మార్చి నెలలో మండలంలో గర్భిణీ స్త్రీల నమోదు కొనసాగుతోందని తెలిపారు. టీటీ తొలి డోసు 95 మందికి, రెండో డోసు 92 మందికి అందించగా, ఆసుపత్రుల్లో 68 ప్రసవాలు నమోదయ్యాయని చెప్పారు. కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు 10 నిర్వహించగా, బీసీజీ టీకాలు 61 మందికి, మీజిల్స్ టీకాలు 95 పిల్లలకు అందించామని తెలిపారు. మండలంలో 28 క్షయ వ్యాధి కేసులు నమోదైనట్లు వివరించారు.హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మండలానికి 1,435 ఇళ్లు మంజూరవగా, అందులో 1,183 ఇళ్లకు మార్కౌట్ ఇచ్చినట్లు తెలిపారు. బేస్‌మెంట్ స్థాయిలో 183 ఇళ్లు, రూఫ్ లెవెల్‌లో 120, స్లాబ్ వేసినవి 619 కాగా, ఇప్పటివరకు 108 ఇళ్లు పూర్తయ్యాయని చెప్పారు.విద్యుత్ ఏఈ రాంలాల్ మాట్లాడుతూ.. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును మండలంలో 11,116 కుటుంబాలకు అందిస్తున్నట్లు తెలిపారు.ఎంపీడీఓ శేషగిరిశర్మ మాట్లాడుతూ.. చేయూత పింఛన్లు మండలంలో మొత్తం 8,232 మందికి ప్రతినెల అందుతున్నట్లు చెప్పారు. వీరిలో వృద్ధాప్య పింఛన్లు 2,982, వితంతు పింఛన్లు 3,403, వికలాంగుల పింఛన్లు 1,195, టాడీ టాపర్లు 217, చేనేత కార్మికులు 21, ఒంటరి మహిళలు 414 మంది ఉన్నారని వివరించారు.డిప్యూటీ తహసీల్దార్ (సివిల్ సప్లైస్) రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం కింద రూ.500లకే ఎల్పీజీ గ్యాస్ సిలిండర్‌ను మండలంలోని 11,446 కుటుంబాలకు అందిస్తున్నట్లు తెలిపారు.వ్యవసాయ శాఖాధికారి ఋష్యేంద్ర మణి మాట్లాడుతూ.. రైతు భరోసా కింద రబీ సీజన్‌లో 22,810 మంది రైతులకు రూ.20,65,77,688లు, ఖరీఫ్ సీజన్‌లో 20,369 మంది రైతులకు రూ.16,01,75,358లు అందజేసినట్లు చెప్పారు. రైతు రుణమాఫీ పథకం కింద 7,165 మంది రైతులకు రూ.32,16,21,928 మాఫీ చేసినట్లు తెలిపారు. సన్నబియ్యానికి బోనస్ కూడా చెల్లించినట్లు పేర్కొన్నారు.తహసీల్దార్ పి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. కళ్యాణలక్ష్మి పథకం కింద 1,589 మందికి రూ.15,90,84,324లు, షాదీ ముబారక్ పథకం కింద 299 మందికి రూ.2,99,34,684లు చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కొత్తగా 24,359 రేషన్ కార్డులు జారీ చేసినట్లు చెప్పారు.మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్ఐ లక్ష్మయ్య మాట్లాడుతూ.. "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపకూడదని, సీట్‌బెల్ట్ లేకుండా కార్లు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.ఎంఈఓ ధర్మానాయక్ మాట్లాడుతూ.. మండలంలో మొత్తం 6,462 మంది విద్యార్థులు చదువుతున్నట్లు తెలిపారు. మండలంలో తెలంగాణ మోడల్ కాలేజీ, కేజీబీవీ, కేంద్రీయ విద్యాలయం ఒక్కొక్కటి, ప్రాథమిక పాఠశాలలు 60, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు 13, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు 29, ఎయిడెడ్ పాఠశాలలు 2, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు కొనసాగుతున్నాయని చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద 77 శాతం మౌలిక సదుపాయాల పనులు పూర్తవుతున్నాయని తెలిపారు. 2024--25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్ఎస్సి ఫలితాలు 96 శాతం, ప్రైవేట్ పాఠశాలల్లో 99 శాతం నమోదయ్యాయని వివరించారు. మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు.ఎంపీవో ఎం. రమేష్ మాట్లాడుతూ.. శానిటేషన్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన, కార్యాలయాల పరిశుభ్రతపై చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జూలకంటి వెంకట్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి మాతంగి రమేష్, ఏపీఎం దిలీప్, నజీముద్దీన్, ఏపీఓ కళావతి, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, నీటిపారుదల శాఖల ఏఈలు వరలక్ష్మి, భవాని, మానస, రాంలాల్, ఎంఏఓ ఋష్యేంద్ర మణి, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ బార్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**నూతన అధ్యక్షుడిగా గౌరు వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకారం**





**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 16:** మిర్యాలగూడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. సంఘం నూతన అధ్యక్షుడిగా గౌరు వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించగా, వైస్ ప్రెసిడెంట్‌గా కరుణాకర్, జనరల్ సెక్రటరీగా జంగిలి ఎల్లయ్య, జాయింట్ సెక్రటరీగా రాయరపు భాస్కర్, కోశాధికారిగా సైదులు ప్రమాణం చేశారు.అలాగే గేమ్స్ కార్యదర్శిగా భూక్యా రమేష్, మహిళా ప్రతినిధిగా జ్యోతి బాధ్యతలు చేపట్టారు. కార్యవర్గ సభ్యులుగా వేలాద్రి నర్సింహారావు, గాదె చంద్రశేఖరరెడ్డి, బంటు మహేష్, సుస్మిత ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఎన్నికల అధికారి పి. పుల్లారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# నర్కుడ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నాం



### నర్కూడ సర్పంచ్ గడ్డం శేఖర్

**గండిపేట(క్రైం మిర్రర్):** గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్నట్లు నర్కూడ గ్రామ సర్పంచ్, శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్‌యాదవ్ అన్నారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో రూ.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలనా--ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి వేగంగా కొనసాగుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. నర్కుడ గ్రామ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, ప్రతి కాలనీకి అవసరమైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నీరటి తన్విరాజు గారు, మాజీ ఎంపీటీసీలు అశోక్, శ్రీనివాస్, వార్డు సభ్యులు పర్వతం వెంకటయ్య, చౌట రాజు, లింగం నవీన్, బుర్కుంటా నగేష్, పర్వతం వినోద్, రక్షిత్, గణేష్, శ్రీకాంత్ గౌడ్, నాయకులు నీరటి కృష్ణ, గుండాల విశ్వనాథ్, టి కుమార్ గౌడ్, ప్రభు, మల్లేష్ తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా,
మండలవారీగా, షాద్నగర్,
కేశంపేట, కడ్తాల్, కందుకూరు,
కొత్తూరు, తలకొండపల్లి
అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈక్రింది
నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# ప్రజా పాలన మండల స్థాయి సమావేశం

**అటకెక్కిన హామీలు.. కానరాని అభివృద్ధి పనులు**

**రాని ఇందిరమ్మ ఇండ్లు.. పెంచని పింఛన్లు**

**పథకాలపై నిలదీసిన ప్రజలు**

**గ్రామ సమస్యలు పరిష్కారం చేయాలని కోరిన సర్పంచ్ లు**

**ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తాం... మండల అధికారుల హామీ**



**క్రైమ్ మిర్రర్,పాలకవీడు:** మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం గుడుగుంట్లపాలెం రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శంకర్ పాల్గొని ప్రజా పాలన అమలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజలకు అందించాల్సిన సేవలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల పనితీరును పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో కొంతమంది సర్పంచ్లు మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో పోలీస్ శాఖ నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాలు తప్ప ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదు ఉపాధి హామీ పథకం పేస్ గుర్తింపు హాజరు చాలా ఇబ్బందిగా మారింది చాలా మంది కూలీలకు పని చేసిన హాజరు పడక డబ్బులు రావట్లేదుఅని వాపోతున్నారనీ ,ఊరిలో ఎక్కడ పనులు అక్కడే నిలిచిపోతున్నాయి. కొన్ని శాఖల అధికారులు తూతు మంత్రంగా పనులు చేస్తున్నారని ఆరోపించారు.ఎండాకాలం ఎండలు ఎక్కువగా ఉన్నందున విద్యుత్ అంతరాయం సంబవించకుండా చూడాలని పలువురు సూచనలకు గాను మండల ఏఈ పందిరి శ్రీనివాస్ సమాధానమిస్తూ గ్రామాలలో ట్రాన్స్ఫర్మ్ ల ఎర్త్ పైపులకు నీరు పోయించాలని సెక్రెటరీ లకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి విద్యార్థులు పెంపు కు కృషి చేయాలనే సూచనలకు, ప్రతి పాఠశాలను విజిట్ చేస్తూ అక్కడ ఉన్న లోపాలను ఉన్నతధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిస్కారం చేస్తామని, పాఠశాలలో విద్యార్థులను పెంచే విధంగా బడి బాట కార్యక్రమం చేస్తున్నాని ఎం ఈ ఓ కాటయ్య సమాధానం ఇచ్చారు. ఎస్సై కోటేష్ మాట్లాడుతూ ప్రతిఒక్క వాహన చోదకుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, హెల్మట్ లేని ప్రయాణం ప్రమాదకరం అని సూచించారు.మండలంలోని సమస్యలు మా దృష్టికి తెచ్చిన సత్వర పరిష్కరానికి కృషి చేస్తామని మండల తాశీల్దార్ కమలాకర్ సూచించారు.మూసి ఒడ్డు సింగారం, రావి పహాడ్, నాగిరెడ్డి గూడెం సర్పంచులు మాట్లాడుతూ రావి పహాడ్ గ్రామానికి రోడ్డు గుంతల మయం అయిందని రోడ్డు వేయించాలని, సింగారంలో ఉపాధి హామీ పనులలో డబ్బులు పడటం లేదని, విద్యుత్ సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చారు. నాగిరెడ్డి గూడెం సర్పంచ్ మంద నాగయ్య మాట్లాడుతూ మండలంలో ని 22 గ్రామ పంచాయితీ లలో 6గ్రామ పంచాయిలకు ఈ జి ఎస్, ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు రాకుండా చేయటం ఏమిటని ప్రశ్నించారు.ఈ విషయం వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. గుడుగుంట్ల పాలెం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నేను కాంగ్రెస్ పార్టీ నాయకుడుని మా గ్రామంలో గ్రామ సభ లో మాకు పించెను పెంచుతాని చెప్పారు పెంచలేదని, మండలం లో ఏ ఒక్క గ్రామానికి ఒక్క ఇళ్లు ఇవ్వలేదని ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపి డి ఓ లక్ష్మి, ఎ ఓ కళ్యాణ్ చక్రవర్తి, ఎంఈఓ కాటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, డా.శ్వేత పలు శాఖల అధికారులు, పంచాయితీ సెక్రటరీ లు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోకాపేటలోని ముదిరాజ్ ఆత్మగౌరవ భవన స్థలంలో పాలాభిషేకం

## పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్





గండిపేట(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ముదిరాజులను రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన వర్గంగా ప్రకటించడం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కోకాపేటలోని ముదిరాజ్ ఆత్మగౌరవ భవన స్థలం వద్ద మహాత్మా జ్యోతిబా పూలే, రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటాలకు ఘనంగా పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ కులగణన ద్వారా ముదిరాజ్ సమాజ స్థాయిని స్పష్టంగా గుర్తించిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇది కేవలం గణాంకాల ప్రకటన మాత్రమే కాకుండా, సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న గుర్తింపుకు నాంది పలికిన నిర్ణయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముదిరాజ్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం, అనంతరం కులగణన నిర్వహించి ముదిరాజులే అత్యధిక జనాభా కలిగిన వర్గమని అధికారికంగా ప్రకటించడం ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని చైర్మన్ పేర్కొన్నారు. ఇదే కొనసాగింపులో, ముదిరాజ్ సమాజానికి పూర్తి న్యాయం జరిగేలా బీసీ-డి నుంచి బీసీ-ఏ కేటగిరీకి మార్పు కూడా త్వరలోనే ప్రభుత్వం అమలు చేస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే కులగణన ప్రక్రియను పూర్తి చేసి వివరాలను అధికారికంగా ప్రకటించే వరకు కృషి చేసిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రిలు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్ గౌడ్ పాత్రను ప్రత్యేకంగా అభినందించారు. వారి కృషి వల్లే ఈ రోజు ముదిరాజ్ సమాజం గర్వంగా తలెత్తుకునే స్థితి వచ్చిందని అన్నారు. ముదిరాజ్ సమాజం ఐక్యంగా ముందుకు సాగితే విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో మరింత బలపడే అవకాశాలు ఉన్నాయని చైర్మన్ స్పష్టం చేశారు. మహాత్మా జ్యోతిబా పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గాన్ని అనుసరిస్తూ ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కులగణన వివరాలు వెలువడిన నేపథ్యంలో బీసీ కమిషన్ తక్షణమే స్పందించి ముదిరాజులను బీసీ-డి నుంచి బీసీ-ఏ కేటగిరీకి మార్చేందుకు అవసరమైన చర్యలు ప్రారంభించాలని కోరారు. సమాజానికి న్యాయం జరిగే దిశగా ప్రభుత్వం త్వరలోనే శుభవార్త అందిస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ముదిరాజ్ సమాజ అభ్యున్నతిని లక్ష్యంగా పెట్టుకుని ముదిరాజ్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి దాని తొలి చైర్మన్‌గా తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బాధ్యతను సమాజానికి ఉపయోగపడేలా పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి. వెంకటేష్ ముదిరాజ్, జగన్మోహన్ ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్తలారి మల్లేష్ ముదిరాజ్ ,చొప్పరి శంకర్ ముదిరాజ్, పిట్ల మోహన్ ముదిరాజ్, బలరాం ముదిరాజ్, ముదిరాజ్ సమన్వయ కమిటీ నాయకులు, ముదిరాజ్ ముఖ్య నాయకులు, ముదిరాజ్ కులస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వడదెబ్బతో కొడుకు మృతి

## తట్టులోలేక తల్లి మరణం

జోగులాంబ గద్వాల,ఏప్రిల్16: జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అప్పటివరకు కళ్ళముందే తిరిగిన కొడుకు అనంతలోకాలకు వెళ్లగా.. ఆ వార్త విన్న తల్లి గుండె తట్టుకోలేకపోయింది. కొడుకు మరణించిన గంటల వ్యవధిలోనే తల్లి కూడా కన్నుమూసింది. ఈ ఘటన అయిజ మండలం తూముకుంట గ్రామాన్ని శోకసంద్రంలో ముంచేసింది. గ్రామానికి చెందిన కుర్వ మల్లికార్జున్ తీవ్రమైన వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయాడు. కంటిపాపలా పెంచుకున్న కొడుకు ఇక లేడన్న వార్త విన్న తల్లి కురువ రంగమ్మ ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. అల్లారుముద్దుగా పెంచుకున్న కొడుకు మరణవార్తను ఆమె తట్టుకోలేక పోయింది. పుట్టెడు దుఃఖంతో ఆమె గుండె ఆగిపోయింది. ఒకే ఇంట్లో తల్లీకొడుకులు మృతి చెందడంతో తూముకుంట గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేస్తోంది.

# దేశవ్యాప్తంగా మండుటెండలు

## అప్రమత్తంగా ఉండాలన్న ఐఎండి

న్యూఢిల్లీ,ఏప్రిల్16: దేశ వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 8 గంటల నుంచే భానుడు భగభగమండుతున్నాడు. మధ్యాహ్నం బయట తిరగాలంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్టాల్లో 46 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. వడగాల్పుల కారణంగా జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.ఎండలు దంచికొడుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ ప్రజలకు కీలక సూచనలు చేసింది. వడదెబ్బలు తగిలే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ గురువారం ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టింది.




# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

## ఆర్‌జీఐఏ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఆర్‌జీఐఏ ట్రాఫిక్ ఏసీపీ నాగభూషణం సూచించారు. ఆర్‌టీసీ బస్‌స్టాండ్, రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద సేఫ్ గాడీ( మై క్యాబ్ ఈజ్ సేఫ్)-- కమర్షియల్ క్యాబ్‌లకు ప్రయాణికుల భద్రతా ప్రమాణాలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న క్యాబ్ డ్రైవర్లకు సుమారు 600 క్యాబ్ రిజిస్ట్రేషన్ స్టిక్కర్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం 2019 నుంచి హైదరాబాద్‌లో అమలులో ఉందన్నాఉ. ఇది ముఖ్యంగా యాప్ ఆధారిత, స్వతంత్ర క్యాబ్ ఆపరేటర్లకు గుర్తింపు, ధృవీకరణ విధానాలను ప్రమాణీకరించడంపై దృష్టిసారిస్తుందన్నారు. సేఫ్ గాడీ(మై క్యాబ్ ఈజ్ సేఫ్) అనేది మోటర్ వెహికిల్ రూల్ 270, మోటర్ వెహికిల్స్ యాక్ట్ 1988 నిబంధనలకు అనుగుణంగా రూపొందించబడిన ఒక నిర్మిత ప్రయాణికుల భద్రతా, వాహన ధృవీకరణ కార్యక్రమం అన్నారు. ఇది కమర్షియల్ ట్రాన్స్‌పోర్ట్ సేవలలో ప్రయాణికుల నమ్మకం, బాధ్యత, ట్రేసబిలిటీని పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ప్రయాణికుల కోసం క్యూఆర్ కోడ్ ఆధారిత వాహన గుర్తింపు ధీవీకరణ, యాజమాని, డ్రైవర్ ట్రేసబిలిటీ, ప్రయాణికుల సహాయం, ఫిర్యాదు మద్దతు, డ్రైవర్లకు నిబంధనలపై అవగాహన, మహిళల భద్రతకు అనుకూల వాతావరణం, గుర్తింపులేని, ధృవీకరించని ప్రయాణాల ప్రమాదం తగ్గింపు, ప్రజా రవాణాలో బాధ్యత పెంపొందిస్తుందన్నారు. ధృవీకరించిన వాహనాలను ఎంపిక చేసుకునే ప్రయాణికుల సంఖ్య పెరుగుతుందన్నారు. మహిళలు, రాత్రి ప్రయాణికుల్లో విశ్వాసం పెరుగుతుందన్నారు. గుర్తింపు లేని ప్రయాణాలకు సంబంధించిన సమస్యలు తగ్గుతాయన్నారు. డ్రైవర్లలో బాధ్యతాయుత ప్రవర్తన పెరుగుతుందన్నారు. సవ్యమైన రవాణా వ్యవస్థపై ప్రజల నమ్మకం బలపడుతుందన్నారు. పట్టణ రవానాలో భద్రతా సంస్కృతిని ప్రొత్సహించిందన్నారు. సందర్శకులకు నమ్మకమైన ప్రయాణ ఎంపికపై అవగాహన కల్పించిందన్నారు. ట్రేసబుల్ వాహన గుర్తింపు ద్వారా అధికారులకు పరోక్ష సహాయం, పౌరుల భద్రతా అవగాహన కార్యక్రమాలకు తోడ్పాటు ఉంటుందన్నారు. విమానాశ్రయ కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం ఉండదన్నారు. ప్రయాణికుల రాకపోకలకు ఆటంకం కలిగించవద్దు అని సూచించారు. ఎలాంటి ఆహ్వానం లేకుండా ప్రచారం చేయరన్నారు. కేటాయించిన ప్రాంతాల్లోనే సిబ్బంది పని చేస్తారన్నారు. విమానాశ్రయ అధికారులు, భద్రతా విభాగంతో సమన్వయం, డేటా భద్రత, గోప్యతా నిబంధనలకు కట్టుబడి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జీఐఏ ట్రాఫిక్ ఎస్‌హెచ్‌వో బి.ప్రమోద్‌కుమార్, జీఎంఆర్ అధికారులు, క్యాబ్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# పోషణ్ పఖ్వాడ విజయవంతానికి శాఖల సమన్వయం అవసరం

- మిర్యాలగూడలో మండల స్థాయి కార్యక్రమం
- చిరుధాన్యాల వంటకాలతో పోషకాహార ప్రదర్శన
- అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలని సూచన



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 16:** మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో నిర్వహిస్తున్న పోషణ్ పఖ్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సీడీపీవో రేఖల మమత సూచించారు.ఈ నెల 9 నుంచి 23 వరకు నిర్వహిస్తున్న పోషణ్ పఖ్వాడ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల స్థాయి సమావేశాన్ని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 0 నుంచి 6 సంవత్సరాల చిన్నారుల ఆరోగ్యం, చిరుధాన్యాలు, సిరిధాన్యాలతో తయారు చేసిన వంటకాలు, పోషకాహార పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీడీపీవో మమత మాట్లాడుతూ.. తల్లి--బిడ్డల పోషణపై ప్రత్యేక శ్రద్ధ అవసరమన్నారు. చిన్నారుల మెదడు అభివృద్ధికి ప్రారంభ ఉద్దీపన, ప్రారంభ సంవత్సరాల్లో ఆట ఆధారిత విద్య, స్క్రీన్ సమయాన్ని తగ్గించడంలో తల్లిదండ్రులు, సమాజం పాత్ర కీలకం అని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి సమాజం భాగస్వామ్యంతో పాటు సీఎస్‌ఆర్ మద్దతు అవసరమని పేర్కొన్నారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో టిహెచ్‌ఆర్, గ్రోత్ మానిటరింగ్, కౌన్సెలింగ్ సేవలు ఉచితంగా అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ జె. వెంకట్ రెడ్డి, తహసీల్దార్ పి. శ్రీనివాస్, ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ, ఎంపీఓ ఎం. రమేష్, ఎస్ఐ ఎం. లక్ష్మయ్య, ఎంఈఓ డి. ధర్మానాయక్, సూపర్వైజర్లు ఆర్. వాణి, రాధిక, హేమాదేవి, నిహారిక, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# కుష్బూ వారసురాలిద్దరూ రెడీ..



ఉత్తరాది నుంచి దక్షిణాదికి దిగుమతి అయిన నటి కుష్బూ హిందీలో బాల నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ సంచలన నటి ఆ తరువాత తెలుగులో వెంకటేష్‌కు జంటగా కలియుగ పాండవులు చిత్రంలో కథానాయికిగా పరిచయమయ్యారు. ఆ తరువాత వరుషం-- 16 చిత్రంతో కోలీవుడ్‌కు ఎంట్రీ ఇచ్చారు. విశేషం ఏమిటంటే ఈమె తెలుగు, తమిళం భాషల్లో నటించిన రెండు చిత్రాలు విజయం సాధించాయి. ఆ తరువాత ఈ రెండు భాషల్లోనూ పలు చిత్రాల్లో నటించారు. తమిళంలో రజనీకాంత్, కమలహాసన్, విజయకాంత్, ప్రభు, కార్తీక్ వంటి నటులతో జంటగా నటించారు. కథానాయకిగా బిజీగా ఉండగానే దర్శకుడు సుందర్.సి ని ప్రేమ వివాహం చేసుకున్నారు.  ఆ తరువాత రాజకీయ రంగప్రవేశం చేసి ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర ప్రచార కర్తగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. మరో పక్క నిర్మాతగా చిత్రాలు నిర్మిస్తున్నారు. సుందర్.సి, కుష్బూ దంపతులకు అవంతిక, ఆనందిత అనే ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఇప్పుడు వారు కూడా సినీ రంగప్రవేశం చేయడం విశేషమేమీ కాదు. చిన్న కూతురు ఆనందిత దర్శకుడు మణిరత్నం వద్ద సహాయ దర్శకురాలిగా చేరారు. పొన్నియిన్ సెల్వన్ 1, 2, థగ్‌లైఫ్ చిత్రాలకు పని చేశారు. పెద్ద కూతురు అవంతిక హీరోయిన్‌గా రంగప్రవేశం చేశారు. ఈమె లండన్‌లో నటనలో శిక్షణ పొందారన్నది గమనార్హం. ఇటీవల ఒక వాణిజ్య ప్రకటనలో నటించి తల్లి కుష్బూ ప్రశంసలు అందుకున్నారు. తాజాగా ఆరంభం అనే మలయాళ చిత్రంలో హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తున్నారు. ఇందులో సరిత మరో ముఖ్య పాత్రను పోషిస్తున్నారు. సురేష్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం షూటింగ్ తాజాగా ప్రారంభమైంది. అవంతిక త్వరలో తమిళ చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ అవుతారని ఆశించవచ్చు.

## కాన్సెప్ట్ బాగుంది కానీ...
## అందులో వాస్తవం లేదు: దర్శకుడు క్రిష్



దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తదుపరి మూవీ అడ్వెంచర్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కనుందని, అందులో ఏడుగురు హీరోయిన్లు నటించనున్నారనే వార్తలు ఇటీవల సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఈ ప్రచారంపై స్పందించిన క్రిష్.. ఏడుగురు హీరోయిన్లు, ట్రెక్కింగ్ అడ్వెంచర్.. ఐడియా బాగుంది, కానీ ఇది నిజం కాదని అన్నారు. సోషల్ మీడియాలో పుట్టిన మరో స్క్రిప్ట్ మాత్రమేనంటూ వదంతులకు తనదైన శైలిలో ఫుల్‌స్టాప్ పెట్టారు. తన కొత్త సినిమా వివరాలను త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తానని చెప్పారు. గమ్యం మూవీతో దర్శకుడిగా పరిచయమైన క్రిష్, ఆ మూవీతో తెలుగు ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని అందించిన సంగతి తెలిసిందే. తరువాత వేదం, కృష్ణం వందే జగద్గురుమ్ వంటి ఆలోచనాత్మక చిత్రాలు, అలాగే కథానాయకుడు (ఎన్టీఆర్) వంటి బయోపిక్‌ను తెరకెక్కించారు. ఆయన దర్శకత్వంలో వచ్చిన హరి హర వీరమల్లు, ఘాటి మూవీలు గత ఏడాది విడుదలయ్యాయి.



## లొకేషన్‌లో
## వాగ్వివాదం

షూటింగ్ టైమ్‌లో క్రియేటివ్ డిఫరెన్స్ కామన్. డైరెక్టర్‌కీ డీవోపీకీ మధ్య ఈ విషయంలో గొడవలెక్కువగా వస్తుంటాయి. మూవీ మేకింగ్‌పై నిర్మాతకు అవగాహన ఉంటే కూడా సెట్‌లో వాదనలకు ఆస్కారం ఉంటుంది. ఈ మధ్య సెట్స్‌లో హీరోల జోక్యం కూడా ఎక్కువైందని, కొందరు హీరోలైతే డైరెక్టర్లకీ, డీవోపీలకూ షాట్ ఎలా పెట్టాలో కూడా చెబుతున్నారనీ ఇన్‌సైడ్ టాక్.. ఈ విషయంలో బాలీవుడ్ రెండాకులు ఎక్కువే చదివింది. అక్కడ హీరోయిన్లు కూడా జోక్యం చేసేసుకుంటున్నారట. వివరాల్లోకెళ్తే. యష్‌రాజ్ ఫిల్మ్స్ పతాకంపై లేడీ స్పై థ్రిల్లర్‌గా 'ఆల్ఫా' సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. అలియాభట్ లీడ్‌రోల్ చేస్తున్నది. శివ్‌రావెల్ దర్శకుడు. ఈ సినిమా షూటింగ్‌లో అలియాభట్ జోక్యం అధికమవ్వడంతో లొకేషన్‌లో పెద్ద గొడవే జరిగిందట. లొకేషన్‌లో దర్శకుడు శివ్‌రావెల్‌కు క్రియేటివ్ అవుట్‌పుట్స్‌ని అలియా ఎక్కువగా ఇస్తుండటం అసలు గొడవకు కారణమైందని వినికిడి. యాదృశ్చికంగా బాబీడియోల్ కాంబినేషన్ సీన్స్ తీస్తున్నప్పుడు కూడా ఇది జరిగిందట. ఈ విషయంలో కొంతవరకూ బాబీడియోల్ సర్దుకుపోయినా.. వ్యవహారం శృతి మించడంతో అభ్యంతరం తెలియజేయక బాబీడియోల్‌కి తప్పిందికాదు. దాంతో ఇద్దరి మధ్య ఓ స్థాయిలో వాగ్వివాదం జరిగిందట. ఈ గొడవను చల్లార్చి, షూటింగ్‌ను సజావుగా నడిపించేందుకు దర్శక,నిర్మాతలు చాలా కష్టపడాల్సివచ్చిందట. ప్రస్తుతం బాలీవుడ్ మీడియాలో ఈ విషయంపై కథనాలు వెలువడుతున్నాయి. 'అల్ఫా' సినిమా విషయంలో అలియా అధికంగా జోక్యం చేసుకోవడానికి కారణం యష్‌రాజ్ ఫిల్మ్స్ గత చిత్రాలైన వార్ 2, మర్దానీ 3 చిత్రాల ఫలితాలేనని పలువురు అభిప్రాయపడుతున్నారు.





## సీతతో విడిపోయిన తర్వాత చాలా సంతోషంగా ఉన్నా: పార్తీబన్

సినీ నటి సీత, దర్శకుడు, నటుడు పార్తీబన్ 1990లో ప్రేమ వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. దాదాపు 12 ఏళ్ల వైవాహిక జీవితం తర్వాత ఇద్దరూ విడిపోయారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరు ఒక కుమారుడిని దత్తత తీసుకున్నారు. విడిపోయినప్పటి నుంచి పార్తీబన్ ఒంటరిగానే ఉంటున్నారు. సీత మాత్రం మరొక వ్యక్తిని పెళ్లాడి, ఆ తర్వాత ఆయనతో కూడా విడిపోయారు. సీతతో తన వివాహం, విడిపోవడంపై పార్తీబన్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... సీతతో విడిపోయినందుకు తాను ఎప్పుడూ బాధపడలేదని చెప్పారు. నిజం చెప్పాలంటే ఆమెతో విడాకులు తీసుకున్న తర్వాత చాలా సంతోషంగా ఉన్నానని తెలిపారు. అయితే, ఆమెతో ఉన్న 12 సంవత్సరాలు తన జీవితంలో మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోయిందని చెప్పారు. ఈ రోజుల్లో పురుషులు కానీ, మహిళలు కానీ వివాహం చేసుకోవడం కంటే స్వతంత్రంగా ఉండానికే ఇష్టపడతారని... ఏ మహిళ కూడా వివాహం పేరుతో పరిమితులు ఉండే జీవితాన్ని కోరుకోదని తెలిపారు. పార్తీబన్ చేసిన ఈ కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.



## వారణాసి ఏ జానర్ మూవీ?...
## రాజమౌళి సమాధానం ఇదే!

దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకెక్కిస్తున్న తాజా చిత్రం 'వారణాసి'పై ఆసక్తి రోజు రోజుకీ పెరుగుతోంది. హీరోగా మహేశ్ బాబు నటిస్తుండగా, ఈ చిత్రం ఏ జానర్‌కు చెందిందన్న దానిపై వివిధ ఊహాగానాలు వినిపించాయి. టైటిల్ గ్లింప్స్ విడుదలైన తర్వాత కథపై మరింత ఆసక్తి పెరిగింది.  ఇక ఆటోమేటిక్ వీల్‌చైర్‌లో విలన్ పాత్రలో కనిపించిన పృథ్వీరాజ్ సుకుమారన్ ఫస్ట్‌లుక్ ఆధారంగా ఇది సైన్స్ ఫిక్షన్ సినిమా అంటూ ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారానికి స్వయంగా రాజమౌళి క్లారిటీ ఇచ్చారు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. 'వారణాసి'కి సైన్స్ ఫిక్షన్ ఫీల్ ఉన్నా, ఇది ఆ జానర్ సినిమా కాదని స్పష్టం చేశారు. ఇది ఫాంటసీ --మైథలాజికల్ మూవీ అని వెల్లడించారు. ఆర్ఆర్ఆర్ విజయంతో ఎలాంటి ఒత్తిడి లేదని రాజమౌళి తెలిపారు. కొత్త సినిమా ప్రారంభించినప్పుడు గత చిత్రాల ఫలితాలను దృష్టిలో పెట్టుకోనన్నారు. రుద్ర పాత్రలో వృషభంపై మహేశ్ ఎంట్రీ 'వారణాసి'లో గ్రేటెస్ట్ సినిమాటిక్ మూమెంట్ అవుతుందన్నారు. దర్శకుడిగా ప్రేక్షకులకు ఎప్పుడూ కొత్త అనుభూతి ఇవ్వాలనుకుంటానని తెలిపారు. అది కేవలం విజువల్స్ పరంగానే కాదు, భావోద్వేగాల పరంగానూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ మూవీ రన్‌టైమ్ మూడు గంటల కంటే తక్కువగానే ఉండొచ్చని భావిస్తున్నానన్నారు.  పూర్తి సినిమాను ఐమ్యాక్స్ వెర్షన్‌లో తెరకెక్కించాలని భావించినప్పటికీ, కొన్ని పరిమితుల కారణంగా కొన్ని సన్నివేశాలనే ఆ ఫార్మాట్‌లో రూపొందిస్తున్నామని తెలిపారు. రామాయణం ఎపిసోడ్ షూటింగ్ ఇప్పటికే పూర్తయిందని, దానికి సంబంధించిన వీఎఫ్ఎక్స్ పనులు సవాలుగా ఉన్నాయని చెప్పారు. ఈ భారీ ప్రాజెక్ట్ 'వారణాసి' 2027 ఏప్రిల్ 7 న ప్రేక్షకుల ముందుకు రానుంది.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by  Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.